JAYABHERIDAILY.COM

జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రభాత జయభేరి

ప్రజల పక్షాన అక్షర యజ్ఞం

ఎడిటర్ మోతె రఘు తిరుపతి రెడ్డి

మేడ్చల్ - మల్కాజిగిరి | సోమవారం 01-06-2026

Medchal - Malkajgiri | Monday 01-06-2026

Follow: jayabherinews

సంపుటి : 02 | సంచిక : 356

పేజీలు : 8 | వెల : 5

Vol. 02 | Issue 356 | Pages : 8 | ₹: 5

విలేకర్లు కావలెను

మీకు జర్నలిజంలో ఆసక్తి ఉందా?

సమస్యల్ని ప్రశ్నించేందుకు సరైన అస్త్రం కోసం ఎదురు చూస్తున్నారా?

మీకు అవకాశం కల్పించేందుకు మేము సిద్ధంగా ఉన్నాం..!

ప్రభుత్వానికి ప్రజలకి మధ్య వారధిగా ఉంటూ..

డిజిటల్ మీడియా రంగంలో సరికొత్త హంగులతో మీ అరచేతిలో...

"జయభేరి" తెలుగు దినపత్రిక.. నీకో చక్కని వేదికగా నిలుస్తుంది...

9391 544 889 call me

jayabheripaper@gmail.com



## భారత్ గ్లోబల్ బ్రాండ్ అంబాసిడర్‌గా మోదీ

- కేంద్ర మంత్రి షెఖావత్ ఆసక్తికర వ్యాఖ్యలు
- కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షెఖావత్, విదేశాల్లో భారత ప్రతిష్ట పెరిగిందని, నరేంద్ర మోదీ దేశానికి అతిపెద్ద బ్రాండ్ అంబాసిడర్ అని, ఇది పర్యాటక రంగానికి ఊతమని అన్నారు

జయభేరి, న్యూఢిల్లీ :

ఒకప్పుడు విదేశాలలో భారతదేశ గుర్తింపు కేవలం మహాత్మా గాంధీతో మాత్రమే ముడిపడి ఉండేదని, కానీ ఇప్పుడు పరిస్థితి పూర్తిగా మారిపోయిందని కేంద్ర సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెఖావత్ అన్నారు. ప్రస్తుత కాలంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దేశానికి "అతిపెద్ద బ్రాండ్ అంబాసిడర్" గా ఎదిగారని ఆయన కొనియాడారు. ప్రముఖ వార్తా సంస్థ పీటీఐకి ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో ఆయన అంతర్జాతీయ వేదికలపై భారతదేశ ప్రతిష్ట, పర్యాటక రంగ భవిష్యత్తు మరియు దేశ సాంస్కృతిక బహుళత్వంపై పలు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఇంటర్వ్యూలో షెఖావత్ మాట్లాడుతూ, గతంలో భారతదేశంలో భారతదేశాన్ని ...మిగతాది 2 లో



## ఎండలతో జాగ్రత్త..!

- తీవ్రమైన వడగాల్పుల నేపథ్యంలో ప్రజలు జాగ్రత్తలు పాటించాలని ప్రధాని సూచన
- ఎండలను తట్టుకోవడానికి సాంప్రదాయ దేశీయ పానీయాలు తాగాలని వెల్లడి
- ఏయే ప్రాంతంలో ఏయే స్పెషల్ డ్రింక్ దొరుకుతుందో కూడా స్పష్టం చేసిన మోదీ

జయభేరి, న్యూఢిల్లీ :

దేశవ్యాప్తంగా పెరిగిన వడగాల్పుల నుంచి ప్రజలను రక్షించేందుకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కీలక పిలుపునిచ్చారు. తన 'మన్ కీ బాత్' ప్రసంగంలో భాగంగా ఎండల తీవ్రతపై ఆందోళన వ్యక్తం చేసిన ఆయన.. ఈ సమ్మర్‌ను తట్టుకోవడానికి మన పూర్వీకుల కాలం నాటి 'గో దేశీ' చిట్కాలే అద్భుతమైన మార్గమని గుర్తు చేశారు. దేశంలోని వివిధ ప్రాంతాల్లో తయారు చేసే పానీయాలను గుర్తు చేస్తూ.. ప్రజలంతా వాటినే తాగాలని సూచించారు. దేశవ్యాప్తంగా రికార్డు స్థాయిలో నమోదవుతున్న ఉష్ణోగ్రతలు, తీవ్రమైన వడగాల్పుల నేపథ్యంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ దేశ ప్రజలకు కీలక సూచనలు చేశారు. తన రేడియో కార్యక్రమం 'మన్ కీ బాత్' 134వ ఎపిసోడ్‌లో భాగంగా ఆయన దేశంలో నెలకొన్న ప్రస్తుత వాతావరణ పరిస్థితులపై ...మిగతాది 2 లో

## దమ్ముంటే 420 హామీల అమలుపై ఛాలెంజ్ స్వీకరించాలి



- హైడ్రా భూతంతో పేదల ఇళ్లు కూల్చేస్తున్నారు: కేటీఆర్ ఆగ్రహం
- రైతుల బోర్లకు విద్యుత్ మీటర్లు బిగించడం కాదు, ఎన్నికల హామీలు నెరవేర్చాకే ఎన్నికల్లో పోటీ చేస్తానని ఛాలెంజ్ చేయాలని రేవంత్ రెడ్డికి కేటీఆర్ సూచించారు.

జయభేరి, హైదరాబాద్:

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి నిజంగా దమ్ముంటే, అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన 420 హామీలు, ఆరు గ్యారెంటీలను పూర్తిగా అమలు చేసిన తర్వాతే వచ్చే ఎన్నికల్లో పోటీ చేస్తానని ప్రకటించాలని BRS వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ (KTR) ఛాలెంజ్ చేశారు. కంటోన్మెంట్ నియోజకవర్గ ముఖ్య కార్యకర్తలతో ఆదివారం జరిగిన సమావేశంలో పాల్గొన్న కేటీఆర్, కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.

**3 గంటల కరెంట్ చాలన్న వ్యక్తి రేవంత్ రెడ్డి..**

రైతుల మోటార్లకు మీటర్లు పెడితే ఎన్నికల్లో పోటీ చేయనంటూ సీఎం రేవంత్ రెడ్డి చెబుతున్న మాటలు ముమ్మాటికి అబద్ధాలన్నారు. గతంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రైతులకు 3 గంటల కరెంట్ సరిపోతుందని చెప్పిన రేవంత్ రెడ్డి, ఇప్పుడు అధికారంలోకి వచ్చాక 24 గంటల ఉచిత కరెంట్‌ను పూర్తిగా ఎగగొట్టేందుకే రైతు డిస్కం పేరుతో కొత్త కుట్రకు తెరలేపారని కేటీఆర్ ఆరోపించారు. నేతి బీరకాయలో నెయ్యి ఎంత ఉందో, రేవంత్ రెడ్డికి రైతులపై అంతే ప్రేమ ఉందంటూ కేటీఆర్ ఎద్దేవా చేశారు.

**ఉచిత విద్యుత్‌ను రద్దు చేసేందుకు కాంగ్రెస్ ప్లాన్..**

'రైతు డిస్కం' అనేది రైతన్నల మెడకు ఉరితాడు లాంటిదని, దీని ద్వారా ఉచిత విద్యుత్‌ను శాశ్వతంగా రద్దు చేయడమే ...మిగతాది 2 లో



## హరీశ్ రావు నిజంగా పార్టీ మారతాడా?

- కాంగ్రెస్ ఆపరేషన్ ఆకర్ష్‌ను సమర్థించుకోవడం
- మైండ్ గేమ్, బీఆర్ఎస్ శ్రేణుల్లో అయోమయం
- ఢిల్లీ పర్యటనలు - భాజపా వైపు మొగ్గు చూపుతున్నారనే ఆరోపణలు

జయభేరి, హైదరాబాద్:

తెలంగాణ రాజకీయాల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు టి. హరీశ్ రావు మధ్య మాటల యుద్ధం కొత్తదేమీ కాదు. అసెంబ్లీ సమావేశాల వేదికగా లేదా మీడియా సమావేశాలలో ఒకరిపై ఒకరు తీవ్రమైన విమర్శలు గుప్పించుకుంటూ ఉంటారు. ఈ క్రమంలోనే "హరీశ్ రావు పార్టీ మారే వ్యక్తి" అంటూ సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు రాజకీయ వర్గాలలో పెద్ద దుమారాన్ని రేపాయి.

**కేటీఆర్ ప్రాధాన్యత - అంతర్గత అసంతృప్తి అంచనా**

బీఆర్ఎస్ (గతంలో టిఆర్ఎస్) పార్టీలో ...మిగతాది 2 లో

## ఫైనల్లోనూ చిత్తైన గుజరాత్

- ఐపీఎల్ ట్రోఫీ నిలబెట్టుకున్న ఆర్సీబీ..!




ఐపీఎల్‌లో 17 ఏళ్ల నిరీక్షణ తర్వాత ఛాంపియన్‌గా అవతరించిన రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు టైటిల్ నిలబెట్టుకుంది. 19వ సీజన్‌లో ఛాంపియన్ ఆటతో ఫైనల్ చేరిన ఆర్సీబీ అదిరే ఆటతో గుజరాత్ టైటాన్స్ ఆశలపై నీళ్లు చల్లింది. ఐపీఎల్‌లో 17 ఏళ్ల నిరీక్షణ తర్వాత ఛాంపియన్‌గా అవతరించిన రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు టైటిల్ నిలబెట్టుకుంది. 19వ సీజన్‌లో ఛాంపియన్ ఆటతో ఫైనల్ చేరిన ఆర్సీబీ అదిరే ఆటతో గుజరాత్ టైటాన్స్ ఆశలపై నీళ్లు చల్లింది. క్వాలిఫయర్ 1లో చిత్తైన గుజరాత్‌ను భువనేశ్వర్(229), రసిక్ దారల్ సలాం(327)లు 155కే పరిమితం చేయగా.. ఛేజ్ మాస్టర్ విరాట్ కోహ్లీ(75 నాటౌట్) ఖతర్నాక్ అర్ధ శతకంతో బెంగళూరును గెలిపించాడు. బ్యాటర్ల వైఫల్యంతో మ్యాచ్‌లో వెనబడిన శుభ్‌మన్ గిల్ సేన రన్నరప్‌తో సరిపెట్టుకుంది.

ఐపీఎల్ 19లో ఆర్సీబీ ఛాంపియన్ ఆటతో విజేతగా నిలిచింది. క్వాలిఫయర్ 1లో గుజరాత్ టైటాన్స్‌ను అలవోకగా ఓడించిన ఆర్సీబీ ఫైనల్లోనూ టాప్ గేర్‌లో ఆడి రెండోసారి ట్రోఫీని ముద్దాడింది. తొలుత గుజరాత్‌ను 155కే కట్టడి చేసిన ఆర్సీబీ లక్ష్యం వైపు వడివడిగా అడుగులేసింది. స్వల్ప ఛేదనలో ఓపెనర్లు వెంకటేశ్ అయ్యర్(32), విరాట్ కోహ్లీ(75 నాటౌట్) శుభారంభమిచ్చారు. రబడ ఓవర్లో 4, 6, 4, 4 బాదిన అయ్యర్ ఏకంగా 18 పరుగులు పిండుకున్నాడు. ...మిగతాది 2 లో

## జెన్ జీ యువత కోసం 'సేనా గళం' కమిటీ



- పవన్ కల్యాణ్ సంచలన నిర్ణయం

జయభేరి, విజయవాడ, మే 31 :

సామాజిక సామరస్యం, బాధ్యతాయుత రాజకీయాలు, రాజ్యాంగ విలువల పరిరక్షణ.. ముఖ్యంగా జెన్ జీ యువత ఆశయాలకు అనుగుణంగా గళం వినిపించడమే లక్ష్యంగా 'సేనా గళం' అనే కమిటీ ఏర్పాటు చేస్తున్నట్లు జనసేన పార్టీ అధ్యక్షులు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ప్రకటించారు. సమకాలీన రాజకీయాల్లో రాజ్యాంగానికి కట్టుబడి, అన్ని వర్గాలకు గౌరవం ఇస్తూ, దేశ సమగ్రతకు భంగం కలగకుండా వ్యవహరించేలా ఈ కమిటీ పని చేయాలని దిశా నిర్దేశం చేశారు. ముల్లును ముల్లుతోనే తీయాలి.. కాపులు తిడితే కాపులతోనే తిట్టించాలి. రెడ్లు , కమ్మవారు విమర్శిస్తే ఆ సామాజిక వర్గాలతోనే ప్రతి విమర్శ చేయించాలి. షెడ్యూలు కులాల వారు ఆరోపణలు చేస్తే అదే కులాలవారితో ...మిగతాది 2 లో

▶▶ మొదటిపేజీ తరువాయి

## ఎండలతో జాగ్రత్త..!

ప్రత్యేకంగా మాట్లాడారు. వేసవి తీవ్రత నుంచి ప్రాణాలను కాపాడుకోవడానికి ప్రభుత్వ విభాగాల నిబంధనలు పాటించడంతో పాటు శరీరాన్ని చల్లబరిచే సాంప్రదాయ దేశీయ పానీయాలను అలవాటు చేసుకోవాలని పిలుపునిచ్చారు. ముందస్తు జాగ్రత్తలు తప్పనిసరిగా తీసుకోవాలంటూ..!

ప్రస్తుతం దేశంలోని అత్యధిక ప్రాంతాలు భానుడి భగభగలకు అల్లాడిపోతున్నాయని ప్రధాని మోదీ ఆందోళన వ్యక్తం చేశారు. "ఈ వేసవి కాలంలో ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టడం చాలా అవసరం. ఇంటి నుంచి బయటకు వచ్చేటప్పుడు తగినంత నీరు తాగుతూ, శరీరాన్ని ఎప్పుడూ హైడ్రేటెడ్‌గా ఉంచుకోవాలి. ఎండల్లో బయటకు వెళ్లేటప్పుడు అవసరమైన జాగ్రత్తలు తీసుకోండి. వివిధ ప్రభుత్వ శాఖలు జారీ చేస్తున్న వాతావరణ మార్గదర్శకాలను ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్లక్ష్యం చేయవద్దు" అని పీఎం మోదీ స్పష్టం చేశారు. తీవ్రమైన ఎండల వల్ల సాధారణ ప్రజల దైనందిన జీవితం ఎంతో దుర్భరంగా మారుతోందని, ఈ సమయంలో మనల్ని మనం కాపాడుకుంటూనే, చుట్టుపక్కల ఇబ్బంది పడుతున్న ఇతరుల పట్ల కూడా మానవత్వాన్ని, సహాయ గుణాన్ని చాటాలని ఆయన కోరారు.

దేశీయ పానీయాలివే.. కచ్చితంగా తాగండంటూ..!

ఎండలను తట్టుకోవడానికి మన దేశంలో అనాదిగా వస్తున్న విభిన్న సాంప్రదాయ పానీయాలను ఈ వేసవిలో భాగం చేసుకోవాలని ప్రధాని మోదీ సూచించారు. భారత దేశంలోని వివిధ ప్రాంతాల సంస్కృతి, జీవన శైలిని ప్రతిబింబించే ఈ పానీయాలు కేవలం దాహాన్ని తీర్చడమే కాకుండా, శరీరానికి ఎంతో మేలు చేస్తాయన్నారు. ఇవి 'ఏక్ భారత్ శ్రేష్ఠ్ భారత్' అనే ఐక్యతా స్ఫూర్తిని చాటుతాయని కొనియాడారు. ఈ సందర్భంగా దేశంలోని వివిధ ప్రాంతాల ప్రత్యేకతలను ఆయన ప్రస్తావించారు.

ఉత్తర భారతదేశంలో లభించే 'ఆమ్ పన్నా' (పచ్చి మామిడికాయ రసం) ఎండ దెబ్బ తగలకుండా రక్షిస్తుందన్నారు. అలాగే పంజాబ్, హర్యానా రాష్ట్రాల్లో పెద్ద పెద్ద గ్లాసులతో తాగే 'లస్సీ' శరీరానికి చలవ చేస్తుందని చెప్పారు. అంతేకాకుండా రాజస్థాన్, గుజరాత్ రాష్ట్రాల ప్రజలు తమ ప్రతి భోజనంలోనూ 'మజ్జిగ'ను తప్పనిసరిగా భాగం చేసుకుంటారని గుర్తు చేశారు. బీహార్, జార్ఖండ్, తూర్పు యూపీ ప్రాంతాల్లో తాగే 'సత్తు శర్బత్' (వేయించిన శనగ పిండి పానీయం) కడుపు నింపడమే కాకుండా తక్షణ శక్తిని ఇస్తుందన్నారు. కొంకణ్, గోవాలో దొరికే 'కోకం శర్బత్', 'సోల్ కఢీ'లు కూడా ఆరోగ్యానికి చాలా మంచివని చెప్పారు. అలాగే దక్షిణాది రాష్ట్రాల్లో లభించే 'పానకం', 'నీర్ మోర్', 'సంబారం' వంటివి వేసవికి ఎంతో మేలైనవని చెప్పారు. ఒడిశాలో ప్రత్యేకంగా తయారుచేసే 'బేలా పన్నా' (మారేడు పండ్ల రసం) ఆరోగ్యానికి ఎంతో మంచిదని వివరించారు. ప్రజలంతా ఈ వేసవి కాలంలో ఈ దేశీ పానీయాలను తాగి ఆరోగ్యంగా ఉండాలని సూచించారు. మరోవైపు దేశంలో నెలకొన్న ఈ అసాధారణ ఉష్ణోగ్రతల ప్రభావం, నష్టాన్ని తగ్గించడానికి కేంద్ర ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టింది. ఇటీవల జరిగిన కేబినెట్ సమావేశంలో ప్రధాని మోదీ అన్ని కేంద్ర మంత్రిత్వ శాఖలు, విభాగాల మంత్రులను అప్రమత్తం చేశారు. వడగాల్పుల తీవ్రతను ఎదుర్కొనేందుకు, ప్రజలకు ఉపశమనం కలిగించేందుకు అవసరమైన అన్ని చర్యలను తక్షణమే చేపట్టాలని ఆదేశించారు. ఈ కేబినెట్ సమావేశం అనంతరం కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ మీడియాతో మాట్లాడుతూ.. తీవ్రమైన ఎండల పరిస్థితిని సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు దేశమంత ఒకే తాటిపైకి వచ్చి 'హోల్ ఆఫ్ నేషన్' విధానంతో ముందుకు వెళ్లాలని ప్రధానమంత్రి గట్టిగా నొక్కిచెప్పినట్లు వెల్లడించారు.

## అంబాసిడర్‌గా మోదీ

చూసే విధానం మరియు ప్రపంచం మనల్ని చూసే దృక్పథం "కొంత లోపభూయిష్టంగా" ఉండేదని అభిప్రాయపడ్డారు. గత పరిస్థితులను గుర్తుచేస్తూ.. 1015 సంవత్సరాల క్రితం వరకు, మీరు ప్రపంచంలోని ఏ దేశానికైనా వెళ్ళినప్పుడు, ఒక వ్యక్తిని అతని రూపాన్ని బట్టి 'మీరు భారతీయులా?' అని అడిగితే, అతను తనను తాను భారతీయుడిగా చెప్పుకోవడానికి సంకోచించేవాడని అన్నారు. మొదట అతను తనను తాను ఆసియావాసిగా పరిచయం చేసుకునేవాడని, ఆ తర్వాత ఆసియాలో ఎక్కడి నుండి వచ్చారని అడిగితేనే.. నేను భారతీయుడిని అని చెప్పేవాడని షెఖావత్ వ్యాఖ్యానించారు. భారత స్వాతంత్ర్య ఉద్యమానికి నాయకత్వం వహించిన ఆ మహనీయుడు గుర్తుకు రావడంతో, తమను తాము భారతీయులుగా పరిచయం చేసుకునే ఎవరికైనా, భారతదేశ ప్రతిబింబం, గుర్తింపు చాలా కాలం పాటు గాంధీజీతోనే ముడిపడిపోయాయని కేంద్ర మంత్రి స్పష్టం చేశారు. అయితే, ఇప్పుడు ఆ పరిస్థితిలో విప్లవాత్మక మార్పు వచ్చిందని, ప్రధాని నరేంద్ర మోదీ దేశానికి తిరుగులేని బ్రాండ్ అంబాసిడర్‌గా మారారని షెఖావత్ పేర్కొన్నారు. ఈ రోజు తాను పూర్తి విశ్వాసంతో చెబుతున్నానని, మీరు ప్రపంచంలో ఏ దేశానికైనా వెళ్ళవచ్చని అన్నారు. అతి చిన్న కరేబియన్ ద్వీపం నుండి అమెరికా వరకు, మరియు దక్షిణాసియా నుండి పశ్చిమాసియా వరకు ఎక్కడికి వెళ్లినా సరే.. మీరు ఎవరికైనా 'నేను భారత దేశం నుండి వచ్చాను' అని చెబితే, వారి ముఖంలో ఒక ప్రకాశవంతమైన చిరునవ్వు కనిపిస్తుందని, 'భారతదేశం! ఓహ్, మిస్టర్ మోదీ' అనే ఆశ్చర్యం మీకు ఎదురవుతుందని వివరించారు. తన వ్యాఖ్యలు రాజకీయ ప్రేరేపితమైనవి కావని, అవి ఒక సాధారణ పౌరుడి దృక్పథాన్ని, అంతర్జాతీయ వేదికలపై తాను గమనించిన వాస్తవాలను ప్రతిబింబిస్తున్నాయని ఆయన స్పష్టం చేశారు. భారతదేశ సంస్కృతి మరియు వారసత్వం దేశానికి సారాంశంగా మిగిలిపోయాయని, అయితే ఒక సమర్థుడైన నాయకుడి ప్రతిబింబం విదేశాలలో దేశ ప్రతిష్టను ఏ విధంగా ప్రభావితం చేస్తుందో చెప్పడానికి ఇది నిదర్శనమని ఆయన అన్నారు. విదేశాలలో భారతదేశానికి ఏర్పడిన ఈ సానుకూల ప్రతిబింబం దేశీయ పర్యాటక రంగాన్ని ఊహించని రీతిలో ప్రోత్సహిస్తుందని షెఖావత్ ధీమా వ్యక్తం చేశారు. అంతర్జాతీయంగా మారిన ఈ సానుకూల వాతావరణం పర్యాటక రంగానికి ఎంతో బలాన్ని ఇస్తుందని పేర్కొన్నారు. ప్రస్తుతం దేశంలోకి వచ్చే విదేశీ పర్యాటకుల సంఖ్య 10 కోట్ల నుండి 2047 నాటికి (దేశ శతాబ్ది ఉత్సవాల వేళకు) 100 కోట్లకు పెరుగుతుందనే దృఢ విశ్వాసాన్ని, నమ్మకాన్ని తనకు కలిగిస్తోందని పర్యాటక శాఖ మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు. ఇంటర్వ్యూ ముగింపులో భారతదేశ సాంస్కృతిక వైవిధ్యం గురించి కూడా మంత్రి మాట్లాడారు. భారత నాగరికత అనేది విభిన్న విశ్వాసాల యొక్క ఒక అద్భుతమైన సమ్మేళనం అని ఆయన అభివర్ణించారు. చరిత్ర పుటలు ఏ రంగులో ఉన్నప్పటికీ వాటిని ఎవరూ చెరిపివేయలేరని చెబుతూ, భారతదేశపు సాంస్కృతిక బహుళత్వాన్ని మరియు చారిత్రక సత్యాలను ప్రతి ఒక్కరూ గౌరవించాల్సిన అవసరం ఉందని ఆయన స్పష్టం చేశారు.

## ఆదిలాబాద్‌లో అకాల వర్షం బీభత్సం



జయభేరి, ఆదిలాబాద్ :

ఆదిలాబాద్‌లో అకాల వర్షం బీభత్సం ఆదిలాబాద్: జిల్లాలో భారీ అకాల వర్షం కురిసింది.. అకస్మాత్తుగా మధ్యాహ్నం మూడున్నర గంటల ప్రాంతంలో ఈదురు గాలులతో కూడిన భారీ వర్షంతో ఆదిలాబాద్, తామ్సి, జైనథ్ మండలాల్లోని మార్కెట్ యార్డుల్లో తెల్ల జొన్న పంట తడిసి ముద్దయింది.. భారీ వీధులకు ఈదురుగాలుల కు వర్షం తోడవడంతో రైతులు ఇబ్బందులకు గురయ్యారు.. భారీ ఈదురు గాలులతో టార్పాలిన్ కవర్స్ సైతం గాలికి ఎగిసిపోవడంతో గన్ని బ్యాగుల్లో నింపిన జొన్న పంట తడిసి ముద్దమగా, కొనుగోలు మందకోడిగా సాగడం వల్లే తమ ఇబ్బందులు పడుతున్నామని రైతులు వాపోతున్నారు.

# నోట్ల వర్షం కురిపించిన కోతి..

■ ఔరా వానరం ఎంత పనిచేసింది?

యూపీలోని ఓ కోతి నోట్ల వర్షం కురిపించింది. బులంద్‌షహర్‌లో శనివారం ఈ ఘటన జరగ్గా.. దీనికి సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. కోర్టు వద్దకు స్టాంప్ పేపర్లు కొనేందుకు వచ్చిన ఇద్దరు వ్యక్తుల బ్యాగును కోతి లాక్కెళ్లిపోయింది. ఆనక చెట్టు మీద కూర్చుని కిందకు దిగనంటూ మొండికేసింది. బ్యాగ్ మొత్తం కొరికి చింపేయటంతో.. అందులోని నగదు రోడ్డుపై చెల్లాచెదురుగా పడిపోయింది. స్థానికులు ఆ డబ్బు మొత్తం సేకరించి.. దాని యజమానికి అప్పగించటంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

అసలే కోతి.. ఆపై కల్లు తాగింది.. అనే నానుడి తెలుగులో వినే ఉంటారు. సాధారణంగా కోతి చేసే వేషాలు, చేష్టలు ఎన్నెన్నో. కోతి నుంచి ఉద్భవించాడని చెప్పుకునే మానవుడు కూడా అప్పుడప్పుడు కోతి పనులు చేస్తుంటాడు. అందుకే ఏంటా కోతి వేషాలు అని కూడా మందలిస్తుంటాం. కోతి, కోతి వేషాలు పక్కనబెడితే నోట్ల వర్షం కురిపిన కోతి గురించి ఎప్పుడైనా విన్నారా. వినకుంటే ఉత్తరప్రదేశ్‌లోని బులంద్ షహర్ వెళ్లాల్సిందే. ఎందుకంటే అక్కడ ఉంది మామూలు కోతి కాదు. ఖతర్నాక్ కోతి.. కాసులు కురిపించిన కోతి.

శనివారం రోజు.. యూపీలోని బులంద్‌షహర్ కోర్టు. రవీంద్ర అనే వ్యక్తి, అతని సహచరుడు ఆమిర్ స్టాంప్ పేపర్లు కొనేందుకు కోర్టుకు వచ్చారు. పేపర్లు కొందామని వెళ్తున్న సమయంలో ఎక్కడి నుంచి వచ్చిందో తెలియదు కానీ.. ఓ మాయదారి వానరం ఎంటరైంది. హఠాత్తుగా వారి ముందు ప్రత్యక్షమై.. ఎంత స్పీడులో వచ్చిందో, అంతే స్పీడులో వారి వద్దనున్న బ్యాగును ఎత్తుకెళ్లిపోయింది. ఈ



బ్యాగుతో సరాసరి చెట్టెక్కి కూర్చుంది. పాపం రవీంద్ర, అతని స్నేహితుడు ఆమిర్ ఆ బ్యాగులో రూ. 2 లక్షలు నగదు ఉంచారు. ఈ నగదు ఉన్న బ్యాగును ఎత్తుకెళ్లిన కోతి.. చెట్టెక్కి చిటారు కొమ్మన కూర్చుంది. వానరం నుంచి బ్యాగ్ లాక్కునేందుకు వారు పడిన పాట్లు అన్నీ ఇన్నీ కాదు. అయితే కొంతసేపటికి ఆ కోతి.. బ్యాగ్ మొత్తం చించేసింది. దీంతో బ్యాగులోని కరెన్సీ నోట్లు మొత్తం కింద రోడ్డుపై పడ్డాయి. నోట్ల వర్షం కురిసి బ్యాగులోని రూ. 2 లక్షలు ఖాళీ అయ్యాయి. కిందపడిన నోట్లను రవీంద్ర, అతని స్నేహితుడితో పాటుగా స్థానికులు కూడా సేకరించి.. రవీంద్రకు అప్పగించారు. లెక్కగట్టి చూస్తే మొత్తం రూ. 2 లక్షలు తిరిగి రవీంద్రకు చేరాయి. దీంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. అయితే కోతి చేసిన హడావిడితో బులంద్ షహర్ కోర్టు ప్రాంగణంలో శనివారం కాసేపు కోలాహలం నెలకొంది. కోతిని పట్టుకోవడానికి, దాని చేతిలోని బ్యాగ్ తీసుకోవడానికి పడిన పాట్లు నవ్వు తెప్పించాయి. ఈ తతంగాన్ని ఎవరో తీసి సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. ప్రస్తుతం ఈ వీడియో నెట్టింట వైరల్ అవుతోంది. ఇక వీడియో చూసిన నెటిజనం.. దీనినే కోతి చేష్టలు అంటారంటూ కామెంట్లు చేస్తున్నారు. అయితే బ్యాగు పోయినా, డబ్బులు దక్కాయని అభిప్రాయపడుతున్నారు. వేసవి కాలంలో కోతులు, ఇతరత్రా జంతువులు ఆకలి మీద ఉంటాయని.. కాస్త జాగ్రత్తగా, మరికాస్త అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిస్తున్నారు.

# సర్కార్ బడి టీచర్లకు షాక్

■ TETపై వెనక్కి తగ్గని సుప్రీంకోర్టు!

**ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్)ను ఇన్‌సర్వీస్ ఉపాధ్యాయులకు కూడా తప్పనిసరి చేస్తూ సుప్రీంకోర్టు కీలక తీర్పు వెలువరించింది. టెట్‌పై దాఖలైన సమీక్ష పిటిషన్లను కొట్టివేసిన ధర్మాసనం, పిల్లలకు నాణ్యమైన విద్య అందించడమే ప్రధాన లక్ష్యమని స్పష్టం చేసింది. అయితే ఉపాధ్యాయులకు టెట్ అర్హత సాధించేందుకు టెట్ అర్హత గడువు పొడిగించింది..**

జయభేరి, న్యూఢిల్లీ, మే 31:

టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్(TET)ను విధుల్లో ఉన్న ఉపాధ్యాయులకు తప్పనిసరి చేస్తూ గతంలో ఇచ్చిన తీర్పుపై దాఖలైన సమీక్ష పిటిషన్లను సుప్రీంకోర్టు శుక్రవారం కొట్టివేసింది. అయితే టెట్ అర్హత




సాధించేందుకు ఉపాధ్యాయులకు ఇచ్చిన గడువును 2028 ఆగస్టు 31 వరకు పొడిగించింది. న్యాయమూర్తులు జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ మన్మోహన్‌లతో కూడిన ధర్మాసనం ఈ మేరకు తీర్పు వెలువరించింది. పిల్లలకు నాణ్యమైన విద్య అందించడం రాజ్యాంగబద్ధమైన హక్కు అని, ఉపాధ్యాయుల సేవల కంటే విద్యార్థుల భవిష్యత్తు ముఖ్యమని కోర్టు స్పష్టం చేసింది. 2009లో విద్యా హక్కు చట్టం (RTE) అమల్లోకి రాకముందు నియమితులైన ఉపాధ్యాయులు కూడా టెట్ అర్హతను తప్పనిసరిగా పొందాలని గతంలో 2025 సెప్టెంబర్ 1న ఇచ్చిన తీర్పులో సుప్రీంకోర్టు పేర్కొంది. పదవీ విరమణకు ఐదేళ్లకు పైగా సమయం ఉన్న ఉపాధ్యాయులు నిర్దిష్ట గడువులోపు టెట్ ఉత్తీర్ణులు కాకపోతే ఉద్యోగంలో కొనసాగేందుకు అర్హులు కాదని తెలిపింది. అలాగే పదోన్నతులు కోరుకునే ఉపాధ్యాయులు తప్పనిసరిగా టెట్‌లో ఉత్తీర్ణత సాధించాలని పేర్కొంది. ఈ తీర్పును వ్యతిరేకిస్తూ వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు, ఉపాధ్యాయ సంఘాలు, వ్యక్తిగత ఉపాధ్యాయులు కలిపి సుమారు 70 సమీక్ష పిటిషన్లు దాఖలు చేశారు. టెట్‌ను ఇన్‌సర్వీస్ టీచర్లకు తప్పనిసరి చేయడం వల్ల వేలాది మంది ఉద్యోగాలు కోల్పోయే ప్రమాదం ఉందని, విద్యా వ్యవస్థపై ప్రతికూల ప్రభావం పడుతుందని వారు వాదించారు. అయితే ఈ వాదనలను సుప్రీంకోర్టు తిరస్కరించింది. విద్యా హక్కు చట్టం అమల్లోకి వచ్చి 15 ఏళ్లకు పైగా గడిచిందని, ఈ కాలం టెట్ అర్హత పొందడానికి సరిపోతుందని పేర్కొంది. టెట్ అర్హత లేని ఉపాధ్యాయులను కొనసాగించడం వల్ల రాబోయే తరాల విద్యా ప్రమాణాలు దెబ్బతింటాయని కోర్టు అభిప్రాయపడింది. ఉపాధ్యాయుల సమస్యల పట్ల సానుభూతి ఉన్నప్పటికీ, కేవలం భవిష్యత్తుపై భయాందోళనలు ఉండటం మాత్రమే తీర్పును పునఃసమీక్షించడానికి కారణం కాదని ధర్మాసనం స్పష్టం చేసింది. విద్యా హక్కు చట్టం పిల్లల ప్రయోజనాలను కేంద్రంగా చేసుకుని రూపొందించబడిందని, అందుకే విద్యా ప్రమాణాలను కాపాడేందుకు టెట్ అర్హత ఉపాధ్యాయులకు తప్పనిసరి చేస్తున్నట్లు సుప్రీంకోర్టు తేల్చిచెప్పింది.

## 'సేనా గళం' కమిటీ

ఆరోపణలు చేయించాలి అనే బూర్జువా ధోరణిని తోసిరాజంటూ సేనా గళం పని చేయాలని స్పష్టం చేశారు. జనసేన అభ్యుదయ భావాలతో ముందుకు వెళ్లాలని.. పాతబడి బూజుపట్టిన విధానాలకు తిలోదకాలు ఇవ్వాలని జనసేనాని నిర్ణయించారు. రాజకీయ పార్టీగా సామాజిక బాధ్యతతో జనసేన పార్టీ ముందుకు వెళ్తూ సేనా గళం ఏర్పాటు చేసినట్లు పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. రాజకీయాల్లో కొందరు వ్యక్తుల తప్పులను వారి వ్యక్తిగత చర్యలుగా కాకుండా, వారు చెందిన కులం, మతం లేదా వర్గాలతో ముడిపెట్టి సామాజిక విభేదాలను రెచ్చగొట్టే ప్రయత్నాలు చేస్తున్నారు.. ఇది సమాజంలో విద్వేషాలకు కారణం అవుతోందని అన్నారు. మరిన్ని కనుగొనండి వ్యాపార వార్తలు సినిమా గాసిప్స్ బ్రేకింగ్ న్యూస్ అలర్ట్స్ వార్తల సబ్‌స్క్రిప్షన్ విద్య ఉద్యోగాలు తమ తప్పులను కప్పిపుచ్చుకునేందుకు కొందరు కులం, మతం, ప్రాంతీయత వంటి భావావేశాల ముసుగు వేసుకుని దాక్కొనే ప్రయత్నం చేస్తున్నారనీ.. ఇటువంటి రాజకీయ సంస్కృతిని నేటి యువత తీవ్రంగా వ్యతిరేకిస్తోందన్న వాస్తవాన్ని అందరూ గుర్తించాలని అన్నారు. వ్యక్తిగత తప్పులను వ్యక్తిగత స్థాయిలోనే ప్రశ్నించాలి తప్ప, సామాజిక వర్గాలను ఆ వ్యవహారంలోకి లాగకూడదనే స్పష్టమైన విధానాన్ని జనసేన పార్టీ అవలంబిస్తోందని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.

## ఫైనల్లోనూ చిత్తైన గుజరాత్

సిరాజ్ ఓవర్లో రెండు ఫోర్లు బాదిన విరాట్ అనంతరం రబడను లక్ష్యంగా చేసుకొని రెండు బౌండరీలు, సిక్సర్‌తో స్కోర్ 50 దాటించాడు. దంచేస్తున్న ఈ జోడీని సిరాజ్ విడదీసి తొలి బ్రేకిచ్చాడు. జట్టు స్కోర్ 62 వద్ద అయ్యర్ సులువుగా రబడ చేతికి దొరికాడు. ఆ తర్వాతి ఓవర్లోనే పడిక్కల్(1) గాల్లోకి లేపిన బంతిని బౌండరీ వద్ద అర్షద్ ఖాన్ ఒడుపుగా అందుకున్నాడు. ఆర్సీబీ ఎండో వికెట్ కోల్పోయింది. అదే ఓవర్లో చివరి బంతికి కోహ్లీ సిక్సర్ బాదగా ఆర్సీబీ పవర్ ప్లేలో రెండు వికెట్ల నష్టానికి 70 పరుగులు చేసింది. స్ట్రాటజిక్ బ్రేక్ అనంతరం రషీద్ ఖాన్ ఒకే ఓవర్లో పటిదార్(15), కృనాల్ పాండ్యా(1)ను ఔట్ చేసి గుజరాత్ శిబిరంలో ఆశలు రేపాడు. కానీ, టిమ్ డెవిడ్(24)తో కోహ్లీ కీలక భాగస్వామ్యం నెలకొల్పాడు. విజయానికి 24 పరుగుల దూరంలో డేవిడ్ ఔటైనా.. జితేశ్ శర్మ(11 నాటౌట్)తో కలిసి విరాట్ లాంఛనం ముగించాడు. అర్షద్ వేసిన 18వ ఓవర్లో కోహ్లీ 4, 6 బాదడంతో బెంగళూరు 5 వికెట్ల తేడాతో జయభేరి మోగించింది. క్వాలిఫయర్ 1లో తేలిపోయిన గుజరాత్ టైటాన్స్ బ్యాటర్లు ఫైనల్లోనూ తడబడ్డారు. అహ్మదాబాద్‌లో ఆర్సీబీ పేసర్ల ధాటికి పవర్ ప్లేలోనే కెప్టెన్ శుభ్‌మన్ గిల్(10), సాయి సుదర్శన్(12)లు పెవిలియన్ చేరగా.. మిడిలార్డర్ చేతులెత్తేసింది. వ్యూహాత్మకంగా బ్యాక్ లెంగ్త్, బౌన్సర్లతో భువనేశ్వర్(229), రసిక్ దార్ సలాం(327) గుజరాత్ హిట్టర్లను కట్టడి చేయగా.. వాషింగ్టన్ సుందర్(50 నాటౌట్) అర్ధ శతకంతో పోరాడాడు. అతడు చివరిదాకా నిలబడడంతో గుజరాత్ నిర్ణీత ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 155 పరుగులు చేయగలిగింది.

## హరీశ్ రావు నిజంగా పార్టీ మారతాడా?

కేసీఆర్ తర్వాత పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కేటీఆర్‌కు అగ్రతాంబూలం దక్కింది. పార్టీ అధికారంలో ఉన్నప్పుడు కూడా కేటీఆర్ ప్రాధాన్యత పెరగడం వల్ల, ఉద్యమ కాలం నుండి కష్టపడిన హరీశ్ రావు కొంత అసంతృప్తితో ఉన్నారనే ప్రచారం చాలా కాలంగా రాజకీయాల్లో నడుస్తోంది. ఈ అంతర్గత విభేదాలను, అసంతృప్తిని టార్గెట్ చేస్తూ రేవంత్ రెడ్డి ఈ వ్యాఖ్యలు చేస్తుంటారు.

రాజకీయాల్లో ప్రత్యర్థి పార్టీని మానసికంగా దెబ్బతీయడం ఒక వ్యూహం. బీఆర్ఎస్ పార్టీలో అత్యంత కీలకమైన, బలమైన నాయకుడిగా క్షేత్రస్థాయి క్యాడర్ కలిగిన హరీశ్ రావుపై ఇలాంటి వ్యాఖ్యలు చేయడం ద్వారా, ఆ పార్టీ శ్రేణుల్లో మరియు ప్రజల్లో ఒక రకమైన అయోమయాన్ని, అపనమ్మకాన్ని సృష్టించవచ్చని రేవంత్ రెడ్డి భావిస్తుంటారు. గత ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ నుండి పలువురు ఎమ్మెల్యేలు, కీలక నేతలు కాంగ్రెస్ వైపు క్యూ కట్టారు. ఈ వలసలపై బీఆర్ఎస్ నేతలు విమర్శలు చేసినప్పుడు.. రేవంత్ రెడ్డి కౌంటర్ ఇస్తూ, "మీ సొంత పార్టీ అగ్రనేతలే రేపు పార్టీ మారే అవకాశం ఉంది, ఇక ఎమ్మెల్యేలు మారడంలో తప్పులేదు" అనే సంకేతాలు ఇవ్వడానికి హరీశ్ రావు పేరును ప్రస్తావిస్తుంటారు.

గతంలో హరీశ్ రావు ఢిల్లీ పర్యటనలకు వెళ్లినప్పుడు లేదా కేంద్ర ప్రభుత్వ పెద్దలతో అధికారిక/అనధికారిక సమావేశాలు జరిపినప్పుడు.. కాంగ్రెస్ పార్టీ దానిని రాజకీయ కోణంలో విమర్శించింది. భవిష్యత్తులో బీఆర్ఎస్ ఉనికి దెబ్బతింటే హరీశ్ రావు బీజేపి లేదా ఇతర ప్రత్యామ్నాయాల వైపు చూస్తారనే అంచనాతో రేవంత్ రెడ్డి ఈ తరహా ముద్ర వేసే ప్రయత్నం చేస్తుంటారు.

ప్రభుత్వ వైఫల్యాలపై, హామీల అమలుపై హరీశ్ రావు అసెంబ్లీలో, బయట కాంగ్రెస్‌పై తీవ్రస్థాయిలో విమర్శలు, పవర్‌పాయింట్ ప్రెజెంటేషన్లు ఇస్తూ ఎండగడుతుంటారు. దీనిని తిప్పికొట్టడానికి రేవంత్ రెడ్డి హరీశ్ రావు వ్యక్తిగత/రాజకీయ భవిష్యత్తు గురించిన వ్యాఖ్యలను అస్త్రంగా వాడుతుంటారు.

## ఛాలెంజ్ స్వీకరించాలి

కాంగ్రెస్ లక్ష్యమని కేటీఆర్ మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడకముందు కాంగ్రెస్ పాలనలో కరెంట్ కోతలు, పారిశ్రామిక సెలవులతో (ఇండస్ట్రియల్ హాలిడేస్) రాష్ట్రం అతలాకుతలం అయిందని ఈ సందర్భంగా కేటీఆర్ గుర్తు చేశారు. కానీ బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ముఖ్యమంత్రి అయిన 6 నెలల్లోనే ఆ దుస్థితిని మార్చి, 79 ఏళ్ల భారత చరిత్రలో వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్ అందించిన ఏకైక నేతగా నిలిచారన్నారు. కేసీఆర్ గుర్తులు చెరిపేస్తానంటున్న రేవంత్ రెడ్డి, చివరికి రైతన్నల నోటికాడి కూడును లాక్కునేందుకు ప్రయత్నిస్తున్నారని, ఈ రైతు వ్యతిరేక కుట్రలపై ప్రజలు కూడా స్పందించి రైతులకు అండగా నిలవాలని పిలుపునిచ్చారు.

**హైడ్రా భూతంతో పేదల ఇళ్లు కూల్చేస్తున్నారు: కేటీఆర్ ఆగ్రహం**

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్లు పూర్తవుతున్నా హైదరాబాద్ నగరంలో ఎలాంటి అభివృద్ధి చేయలేదని కేటీఆర్ విమర్శించారు. కంటోన్మెంట్ ఉప ఎన్నికల సమయంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి లాంటి వారు వచ్చి 6 వేల ఇళ్లు ఇస్తామని హామీ ఇచ్చినా, ఇప్పటివరకు కనీసం ఒక్క ఇల్లు కూడా కట్టించలేదని విమర్శించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో హైదరాబాద్ నగరంలో ఫ్లై ఓవర్లు, అండర్ పాస్‌లు, లక్ష డబుల్ బెడ్రూమ్ ఇళ్లు, 20 వేల లీటర్ల ఉచిత తాగునీరు అందించడంతో పాటు జీవో 58, 59 ద్వారా పేదలకు భూమి హక్కులు కల్పించామని గుర్తు చేశారు. నేడు కాంగ్రెస్ ప్రభుత్వం హైడ్రా అనే భూతాన్ని తెచ్చి పేద ప్రజల ఇళ్లను నిర్దాక్షిణ్యంగా కూలగొడుతోందని, వారికి తీరని అన్యాయాన్ని చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. కంటోన్మెంట్‌లో డిఫెన్స్ భూముల బదలాయింపు కోసం, కరీంనగర్, నిజామాబాద్ వైపు స్కైవేల నిర్మాణం కోసం నాడు బీఆర్ఎస్ ప్రభుత్వం కేంద్రంపై తెచ్చిన ఒత్తిడి వల్లే నేడు ఆ పనులు సాకారమయ్యాయని కేటీఆర్ పేర్కొన్నారు. అలాగే ఆర్మీ అధికారులు అడ్డగోలుగా రోడ్లు మూసివేస్తే కేంద్రం దృష్టికి తీసుకెళ్లి సమస్యలను పరిష్కరించింది తామేనన్నారు. దేశమంతా కాంగ్రెస్ అనే దరిద్రాన్ని తిరస్కరిస్తే, తెలంగాణలో మాత్రం అది మళ్లీ అధికారంలోకి వచ్చిందన్నారు. ఎన్నికలు లేకపోయినప్పటికీ, కార్యకర్తలంతా కలిసికట్టుగా ప్రజా సమస్యలపై కాంగ్రెస్ ప్రభుత్వంపై పోరాడాలని దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌తో పాటు పలువురు సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# యాదగిరిగుట్టలో పోటెత్తిన భక్త జనం

- మండే ఎండను సైతం లెక్కచేయని భక్తులు
- స్వామి ఆలయ నిత్య రాబడి రూ. 81,77,104

**జయభేరి, యాదగిరిగుట్ట, మే 31:**



నమో శ్రీ లక్ష్మీ నరసింహ నమో నమో అంటూ భక్తులు చేసిన నామస్మరాలతో యాదగిరి కొండ మారుమోగింది. వేసవి సెలవులతో పాటు వారాంతపు సెలవు కావడంతో యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మి నరసింహ స్వామిని దర్శించేందుకు తెలంగాణ రాష్ట్రంతో పాటు వివిధ ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. యాదాద్రి క్షేత్రానికి వేసవి సెలవుల రద్దీ కొనసాగుతున్నప్పటికీ ఆదివారం స్వామి వారి దర్శనానికి వివిధ ప్రాంతాలను వచ్చిన భక్తులతో పోటెత్తింది. కొండపైన కొండ క్రింద ఎటు చూసినా భక్త ఆద్రిగా యాదగిరి కొండ కనబడింది. స్వామి వారి దర్శనార్థం శనివారం సాయంత్రం నుండి వాహనాల రద్దీ పోటెత్తింది. తెల్లవారుజామున సుప్రభాత సేవ నుండే స్వామివారి దర్శనానికి భక్తులు తరలివచ్చారు.

**ధర్మ దర్శనం**

సుమారు 4 నుండి 6 గంటలు పట్టగా విఐపి దర్శనం 2 నుంచి 4 గంటల సమయం పట్టినట్టు ఆలయ అధికారులు తెలిపారు. స్వామి వారి దర్శనానికి పిల్లాపాపలతో కుటుంబ సభ్యులతో వచ్చిన భక్తులు శ్రీవారి ఆలయంలో నిర్వహించిన కైంకర్యాలు అభిషేకం,అర్చన,నిత్య కళ్యాణం,వెండి జోడి సేవ, సత్యనారాయణ వ్రతం, శివన్న పుష్పార్చన,పవళింపు సేవలో భక్తులు పాల్గొని మొక్కుబడులు చెల్లించుకొని స్వామి వారిని దర్శించుకున్నారు. శ్రీవారి అనుబంధ ఆలయమైన పాత శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి క్షేత్రంలో కూడా శ్రీ లక్ష్మీ నర సింహని భక్తులు దర్శించుకుని మొక్కుబడులు చెల్లించుకున్నారు.



**మండే ఎండను సైతం లెక్కచేయని భక్తులు....**

వేసవి కాలం కావడంతో ఎండ తీవ్రత అగ్నిగోలంలా ఉన్నప్పటికీ యాదగిరిగుట్ట లక్ష్మి నరసింహ స్వామి దర్శనానికి తరలివచ్చిన భక్తులు మండే ఎండను సైతం లెక్కచేయకుండా స్వామి వారిని దర్శించుకున్నారు. కుటుంబ సభ్యులతో పిల్లాపాపలతో స్వామి వారి దర్శనం తరలివచ్చిన భక్తులు శ్రీ లక్ష్మీ నరసింహుని దర్శించుకుని మొక్కులు చెల్లించుకోవడం కోసం భగ్గుమంటున్న భానుని కూడా లెక్కచేయకుండా ఇబ్బందులు పడుతూ గంటల తరబడి క్యూ లైన్ లో వేచి ఉండి పూజా కార్యక్రమాలను నిర్వహించుకొని స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు భక్తులకు ఇబ్బంది కాకుండా తాత్కాలికంగా చర్యలు చేపట్టిన భక్తుల సంఖ్య అధికంగా ఉండడంతో భక్తులకు తిప్పలు తప్పలేదు. భక్తుల రద్దీ పెరుగుతున్న దృష్ట్యా యాదగిరిగుట్ట ఆలయంలో ప్రత్యేక చర్యలు చేపట్టాలని పలువురు భక్తులు కోరారు.

**ఆలయ నిత్య రాబడి..**

స్వామి ఆలయ నిత్య రాబడి 81,77,104 రూపాయల ఆదాయం వచ్చినట్లు ఆలయ అధికారులు తెలిపారు. శ్రీవారి ఆలయానికి శాశ్వత పూజలు, వీఐపీ దర్శనాలు, ప్రసాద విక్రయాలు,అర్జిత సేవలు ,కొండపైకి వాహనాలు, పాత గుట్ట ఆలయం వివిధ శాఖల నుండి ఆదాయం సమకూరినట్లు తెలిపారు. ప్రసాద విక్రయాలు ద్వారా 23 లక్షలు,విఐపి దర్శనం ద్వారా 16 లక్షలు,కొండపైకి వాహన పార్కింగ్ ద్వారా 10 లక్షలు అధిక సంఖ్యలో ఆదాయం వచ్చినట్లు ఆలయ అధికారులు తెలిపారు.



## ఘనంగా శ్రీ సత్యనారాయణ స్వామి కళ్యాణ మహోత్సవం

**జయభేరి, మేడ్చల్:**

మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలోని లక్ష్మీ గార్డెన్ లో విష్ణు శౌర్య ఆధ్వర్యంలో వేద పండితులచే శ్రీ సత్యనారాయణ స్వామి కళ్యాణ మహోత్సవం కన్నుల పండువగా నిర్వహిం చారు. ఈ కళ్యాణ మహోత్సవం లో అధిక సంఖ్యలో దంపతులు పాల్గొని సంప్రదాయ పద్ధతిలో పూజలు భక్తి శ్రద్దలతో నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్స వానికి ముఖ్య అథితులుగా బి అర్ ఎస్ పార్టీ ఇంచార్జి మహేందర్ రెడ్డిని,మాజీ ఎఫ్డిసి చైర్మన్ ప్రతాప్ రెడ్డి,మాజీ కౌన్సిలర్లతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా అథితులను విష్ణు శౌర్య శాలువలతో సన్మానించి సత్క రించారు. అనంతరం అన్న ప్రసాద వితరణ చేసిన సందర్భంగా విష్ణు శౌర్య మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం నిర్వ హించే కళ్యాణ మహోత్సవానికి విచ్చేస్తున్న భకు _ లందరికి ధన్యవాదాలు తెలుపుతూ స్వామి వారి ఆశీ స్సులు అందరిపై ఉండాలని ఆకాంక్షించారు.

## వివాదాస్పదంగా ఎంపీ ఈటల పై ఫ్లెక్సీలు




**జయభేరి, మేడ్చల్ :**

బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ ను లక్ష్యంగా చేసుకుని మేడ్చల్ ఓఆర్ఆర్ సర్వీస్ వద్ద వెలసిన ఫ్లెక్సీలు రాజకీయంగా చర్చనీయాంశమయ్యాయి. "నీ ఏడుపే బీజేపీకి శాపం" అనే శీర్షికతో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీల్లో ఈటలపై పలు విమర్శలు చేశారు. రాష్ట్ర అధ్యక్ష పదవి రాలేదని, సీఎం అభ్యర్థిగా ప్రకటించలేదని, కేంద్ర మంత్రి పదవి దక్కలేదని అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారంటూ ఫ్లెక్సీల్లో పేర్కొన్నారు. రెండు చోట్ల ఎమ్మెల్యేగా పోటీ చేసే అవకాశం కల్పించడంతో పాటు, ఓటమి అనంతరం మల్కాజిరి ఎంపీ టికెట్ ఇచ్చింది బీజేపీ యేనని గుర్తు చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో గెలుపొందిన తర్వాత కూడా "నా ఇమేజ్తోనే గెలిచాను" అని చెప్పడం రాజకీయ నైతికత కాదని ఫ్లెక్సీల్లో విమర్శించారు. అలాగే బీసీ నాయకుడు ఎదుగుతుంటే అసహనం ఎందుకని, ఎంపీ ధర్మపురి అరవింద్ కు లభిస్తున్న ఆదరణను చూసి కడుపుమంట ఎందుకని ప్రశ్నించారు. "నేను బీసీ నాయకుడిని.. నేనే ప్రత్యామ్నాయం" అనే భావన నుంచి బయటకు రావాలని ఈటలకు సూచిస్తూ ఫ్లెక్సీల్లో వ్యాఖ్యలు చేశారు. ఈ ఫ్లెక్సీలను ఎవరు ఏర్పాటు చేశారు, వాటి వెనుక ఉద్దేశం ఏమిటన్న అంశాలపై స్పష్టత రావాల్సి ఉంది. కాగా ఈ వ్యవహారం బీజేపీ వర్గాల్లో చర్చకు దారితీసింది. ఈ వ్యవహారం పై భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు స్పందించారు. తెలంగాణలో భాజపా ఎదుగుదలను ఓర్వలేక ప్రతిపక్ష పార్టీలు చేస్తున్న కుట్రగా విమర్శలు చేశారు. ఫ్లెక్సీల వ్యవహారం పై రాష్ట్ర పార్టీ పోలీసు ఉన్నతాధికారుల కు పిర్యాదు చేసారు.

# హోటల్ లో ఆకస్మికంగా తనిఖీలు

- కాలం చెల్లిన సాసులు,ఫ్రిడ్జిలో నిర్వహించిన చికెన్
- అనుమానిత పదార్థాలను సేకరణ ల్యాబ్ కు తరలింపు
- ఫుడ్ సేఫ్టీ అధికారి శివ శంకర్ రెడ్డి

**జయభేరి, యాదగిరిగుట్ట, మే 31 :**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్న నిత్యం భక్తులతో రద్దీ ఉండే యాదగిరిగుట్ట పట్టణంలోని సన్నిధి, రాఘవేంద్ర, మంత్రాలయం పెద్ద హోటల్లో నాణ్యతలో లోపించిన, కాలం చెల్లిన పదార్థాలను వాడుతూ ప్రజల ప్రాణాలతో చెలగాడమాడుతున్నారు. ఆదివారం యాదగిరిగుట్ట పట్టణంలోని మూడు ప్రధాన హోటల్లో నల్గొండ జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి,యాదాద్రి భువనగిరి జిల్లా ఇంచార్జి అధికారి డాక్టర్.శివ శంకర్ రెడ్డి ఆదివారం సాయంత్రం మూడు హోటల్లో ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా విలేఖరుల సమావేశంలో యాదాద్రి భువనగిరి జిల్లా ఇంచార్జి ఫుడ్ సేఫ్టీ అధికారి మాట్లాడుతూ యాదగిరిగుట్టలో భక్తుల రద్దీ ఉంటుందని హోటల్లో నిర్వహణ సరిగ్గా ఉండదని భక్తులు, స్థానికులు పలువురు మా దృష్టికి తీసుకురావడంతో ఆదివారం ప్రధాన హోటల్లో ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించడం జరిగిందని తెలిపారు.

తనిఖీలోని భాంగనే సన్నిధి ఎమరాయెల్ హోటల్లోని కాలం చెల్లిన ఆరు సాసు బాటిల్ లభ్యమయ్యాయని, దీనితో పాటు ఆహారంలో ఉపయోగిస్తున్న సాసు, యశోద కృష్ణకంపెనీ చెందిన నెయ్యి,పలు పదార్థాలను శాంపిల్ గా తీసుకొని నాణ్యతపై ల్యాబ్ కు పంపించడం జరుగుతుందని తెలిపారు. హోటల్లో ఉన్న ఫ్రిజ్ లో చికెన్, ఫ్రాన్స్ తో పాటు నాన్ వెజ్ కర్రీ నిలువ చేయడం దొరికిందని, అదేవిధంగా వెజిటేబుల్ కూరగాయలను కూడా నిల్వచేసినట్లు అధికారులు తెలిపారు. రాఘవేంద్ర,మంత్రాలయం హోటల్లో చేసిన తనిఖీలలో ఆహారంలో ఉపయోగిస్తున్నటువంటి సాసులు,ఇతర పదార్థాలు, డ్రింకింగ్ వాటర్ శాంపిల్ తీసుకోవడం జరిగిందని వీటిని ల్యాబ్ పంపించిన తర్వాత వచ్చే ఫలితాలను బట్టి కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు. రాఘవేంద్ర హోటల్ వద్ద కలర్ తో కలిపిన టీ పొడిని వాడుతున్నారని అలా వాడడం నిషేధమని టీ పొడిని అక్కడి నుంచి వెంటనే బయటికి పారు వేయడం జరిగిందని అధికారులు తెలిపారు.

**సన్నిధి హోటల్ పైన కేసు నమోదు...**

సన్నిధి హోటల్లో కాలం చెల్లిన సాసులు ఆర్ బాటిల్ లభించాయని అవి తమ హోటల్ కి చెందినవేనని హోటల్ యజమాని ఒప్పుకోవడం వల్ల వాటిని నిలువ చేసినందుకు సన్నిధి హోటల్ పైన కేసు నమోదు చేస్తున్నామని జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారులు తెలిపారు. అనుమానస్పదమైన పదార్థాలను ల్యాబ్ కు తరలించి వాటిని పరిశీలించిన తర్వాత నాణ్యత లోపం ఉన్నట్లు తేలితే ఖచ్చితంగా సన్నిధి హోటల్ పై కఠిన చర్యలు ఉంటాయని ఆయన తెలిపారు. నిరంతరం భక్తుల రద్దీ ఉంటున్న యాదగిరిగుట్ట ఆలయంలో ఆహారం కల్తీకి పాల్పడితే అధికారికంగా కఠిన చర్యలు తప్పవని పలు హోటల్ యాజమాన్యాలకు, నిర్వాహకులకు ఆయన హెచ్చరించారు.



## ఆరోగ్య పథకం కోతలను రద్దు చేయాలి

- టీఎస్ యుటిఎఫ్ డిమాండ్

**జయభేరి, దేవరకద్ర :**

ఉద్యోగుల ఆరోగ్య పథకం విధివిధానాలు ఖరారు కాలేదు. హాస్పిటల్స్ తో ఒప్పందం కుదిరింది లేదు. ప్యాకేజి రేట్లు నిర్ణయించలేదు. డిజిటల్ హెల్త్ కార్డులు ఇవ్వనేలేదు. ఈహెచ్ఎస్ చందా 1.5% మినహాయింపు పై జీఓ ఇవ్వనేలేదు. కానీ ఆర్థిక శాఖ అత్యుత్సాహంతో ఈహెచ్ఎస్ చందా పేరిట ఉద్యోగుల మే నెల వేతనాల్లో కోత విధించటాన్ని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ టిఎస్ యుటిఎఫ్ దేవరకద్ర మండల అధ్యక్షులు కే. శంకర్,ప్రధాన కార్యదర్శి డి కృష్ణయ్య ఆదివారం తీవ్రంగా ఖండించారు. విధివిధానాల గురించి అడిగితే ఆరోగ్య శాఖ ఇస్తుందని సమాధానం చెప్పిన ఆర్థిక శాఖ అధికారులు, ఆ విధివిధానాలు లేకుండానే వేతనాల్లో కోత ఎలా పెడతారని వారు ప్రశ్నించారు. ఉద్యోగులు, పెన్షనర్ల కుటుంబ సభ్యుల వివరాలు ఐఎఫ్ఎంఐఎస్ సైట్ లో ఈరోజు వరకు నమోదు చేయాలని గడువు విధించి, నిన్నటిదాకా వెబ్ సైట్ లో మార్పులు చేస్తూనే ఉన్నారు. వివరాలు పూర్తిగా తీసుకోనే లేదు. పాత నిబంధనల ప్రకారం భార్యాభర్తలు ఉద్యోగులైతే ఒక్కరే చందా చెల్లించాలి. ఇప్పుడు ఇద్దరి నుంచి మినహాయించారు. ఆధారిత కుటుంబ సభ్యులపై స్పష్టత రానే లేదు. నిజానికి ఉద్యోగుల, పెన్షనర్ల ఆరోగ్య సంరక్షణ బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదే. కానీ కార్పొరేట్ హాస్పిటల్స్ లో వైద్యం ఖరీదైన సమయంలో ఉద్యోగులు కూడా కొంత భరించాలని ప్రభుత్వం కోరినప్పుడు సంఘాలు అంగీకరించాయి. అయినా వేతనంలో కోత నిర్ణయం పట్ల ఉద్యోగులు, పెన్షనర్లు తీవ్రమైన అసంతృప్తితో ఉన్నారన్నారు. వారిలో ఉన్న సందేహాలను తొలగించి ఆరోగ్య పథకాన్ని పారదర్శకంగా అమలు చేయాల్సిన సమయంలో.... అందుకు తగిన చర్యలు తీసుకోకుండా ఇంత హడావుడిగా వేతనాల్లో కోత విధించడం ఉద్యోగుల్లో పలు అనుమానాలకు తావిస్తుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి మరియు ఆర్థిక మంత్రి వెంటనే జోక్యం చేసుకొని వేతనాల్లో కోతలు నిలివేయాలని వారు డిమాండ్ చేశారు. ఆర్థిక శాఖ తీసుకున్న ఏకపక్ష నియంతృత్వ నిర్ణయాల ఫలితంగా రాష్ట్ర ప్రభుత్వం అభాసుపాలవుతుందని దేవరకద్ర మండలం టీఎస్ యుటిఎఫ్ అధ్యక్షుడు కే.శంకర్ ,ప్రధాన కార్యదర్శి డి కృష్ణయ్య అన్నారు.

# కుమ్మర్లను బిసి బీల నుండి బిసి ఏ లోకి మార్చాలి

**జయభేరి, తుర్కపల్లి, మే 31 :**



కుమ్మర్లను బీసీ బీ నుండి బీసీ ఏ కేటగిరిలోకి మార్చాలని తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ ఏడుకొండల వెంకటేశ్వర్లు, జిల్లా ప్రధాన కార్యదర్శి దరిపల్లి ప్రవీణ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం తుర్కపల్లి మండల కేంద్రంలో కుమ్మర సంఘం మండల సర్వసభ్య సమావేశాన్ని మండల అధ్యక్షుడు దేవరుప్పల ఐలయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా మండల జర్నలిస్టులను సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కుమ్మరి వృత్తిని ప్రోత్సహించాలన్నారు. 148 జీవోను సవరించి కుమ్మర్లకు చెరువులు కుంటల్లో మట్టి హక్కులను కల్పించాలన్నారు దేవాలయ శాఖలో కుమ్మర్లకు ప్రాధాన్యత కల్పించాలని, ప్లాస్టిక్కు పూర్తిగా నిషేధించి కుమ్మరి పాత్రలకు ప్రాముఖ్యతను ఇవ్వాలని అన్నారు. గ్రామ దేవాలయాల్లో పూజారులుగా పనిచేస్తున్న కుమ్మర్లకు ప్రభుత్వం గౌరవ వేతనం ఇవ్వాలని, అర్హులైన వృత్తిదారులకు పెన్షన్ బీమా సదుపాయాన్ని కల్పించాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమం సొసైటీ అధ్యక్షుడు తాడూరు వెంకటేశం, జిల్లా కోశాధికారి తాడూరు ఆంజనేయులు, ప్రచార కార్యదర్శి గుమ్మ డేల్లీ భాస్కర్, ఉద్యోగ విభాగం తాడూరి సత్యం,జిల్లా ఉపాధ్యక్షులు దేవరుప్పల మల్లేష్, బోనంకూర మల్లేష్,జిల్లా మీడియం విభాగం ప్రధాన కార్యదర్శి జీవిలికపల్లి ఆంజనేయులు ,ప్రధాన కార్యదర్శి నాగాయపల్లి శివరాములు, కోశాధికారి జాగిల్లపురం సత్యనారాయణ, ఉపాధ్యక్షులు ఇంద్రపాల సత్యనారాయణ, రేణిగుంట భాస్కర్, సహాయ కార్యదర్శి బేతళ భిక్షపతి, మండల మీడియా కో ఆర్డినేటర్ జీవిలికపల్లి మహేష్, గ్రామ కమిటీల అధ్యక్షులు నాగాయపల్లి మల్లేష్, దేవరప్పల బాలయ్య, తీగుళ్ల ఆంజనేయులు, బేతాళ హరిబాబు, జీవిలికపల్లి రాములు, తరిగొప్పుల ఆనంద్, జాగిల్లపురం రాజయ్య, ఇంద్రపాలకృష్ణ, బేతాల కిష్టయ్య,ములుగు కృష్ణ, తీగుళ్ల ఆగయ్య,కార్యవర్గ సభ్యులు ఇంద్రపాల కృష్ణ,దుబ్బాక పాండు, ఆనంద్, దేవరుప్పుల చిన్న ఐలయ్య, ఆంజనేయులు, గోపాల్, బాలరాజ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## అవసరమైనప్పుడు అండగా నిలవడమే స్నేహానికి అర్థం

- మృతిచెందిన స్నేహితునికి లక్ష 1 అందజేసిన సాటి స్నేహితులు
- స్నేహ బంధానికి నిలువెత్తు నిదర్శనం



**జయభేరి, దేవరకద్ర :**

గుండెపోటుతో మృతి చెందిన స్నేహితునికి సాటి స్నేహితులు అండగా నిలిచారు. వారి స్నేహ బంధానికి ఇది నిదర్శనంగా నిలిచింది. స్నేహానికన్న మిన్న.. ఏ లోకాన లేదురా అన్నట్లు స్నేహితుడి కుటుంబానికి సాటి స్నేహితులు అండగా నిలవడం అభినందనీయం. మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం పరిధిలోని దేవరకద్ర మండలం వెంకటాయ పల్లి లో ఇటీవల సత్యనారాయణ గుండెపోటుతో అకాలమరణం చెందారు. దీంతో ఆయన కుటుంబం తీవ్ర ఆర్థిక పరిస్థితులు ఎదుర్కొంటుంది. ఈ విషయం తెలుసుకున్న మృతుడు సత్యనారాయణ సాటి స్నేహితులు ఆ కుటుంబానికి అండగా నిలిచి ఆర్థిక సహాయాన్ని అందజేయాలని నిర్ణయించారు. అందులో భాగంగానే మృతుడు సత్యనారాయణ పిల్లల భవిష్యత్తులో దృష్టిలో ఉంచుకొని స్నేహితులంతా కలిసి దాదాపు 1 లక్ష రూపాయలు ప్రోగు చేసి మృతుడి కుటుంబానికి ఆదివారం అందజేశారు. అంతేకాకుండా ఆ పిల్లలకు కావలసిన విద్యాభ్యాసానికి అవసరమైన ఖర్చులను కూడా తామే భరిస్తామని సాటి స్నేహితులు మృతుడి కుటుంబానికి హామీ ఇచ్చారు. మృతుడు సత్యనారాయణ మన మధ్య లేకపోయినా.. ఆయనపై ఉన్న ప్రేమ, స్నేహం, అనుబంధం ఎప్పటికీ చిరస్థాయిగా నిలిచిపోతాయని సాటి స్నేహితులు అన్నారు. కష్ట కాలంలో మృతుడు సత్యనారాయణ కుటుంబానికి అండగా నిలిచిన ప్రతి స్నేహితుడికి ఆ స్నేహబృందం హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపింది. స్నేహమంటే మాటల్లో కాదు.. అవసరమైన సమయంలో అండగా నిలవడమే.. ముఖ్యమని వారు అభిప్రాయపడ్డారు. మృతుడు సత్యనారాయణ ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం ప్రసాదించాలని మృతుడు ఇస్తాడు స్నేహితులు దేవుడ్ని వేడుకొన్నారు.



## ఆర్మీ ఉద్యోగం వచ్చిన యువకుడికి ఘన సన్మానం

**జయభేరి, దేవరకద్ర :**

మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర మండలం గద్దె గూడెంలో ఆర్మీలో ఉద్యోగం వచ్చిన యువకుడికి ఆదివారం రాత్రి గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. గ్రామానికి చెందిన సాకలి శివరాంకు ఆర్మీలో ఉద్యోగం వచ్చింది. దీంతో ఆర్మీ ఉద్యోగం సంపాదించిన శివరాంకు గ్రామ సర్పంచ్ మంగమ్మ వెంకట రాములు అధ్వరంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ వార్డు సభ్యులు నాగమ్మ, ఉప్పుగంటి బేకరీ నాగరాజు, మందగిరి వెంకటరమణ, మాజీ సర్పంచ్ అలాగే గ్రామ పెద్దలు, యువకులు అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పదవి విరమణ సన్మానోత్సవం




**జయభేరి, దేవరకొండ :**

SBI ఖమ్మం రీజన్ లో పలువురు ఎంప్లాయిస్ పదవి విరమణ ఈ యొక్క కార్యక్రమానికి SBI OBC ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు SBISUHC AO నల్గొండ OBC ఆర్గనైజింగ్ సెక్రటరీ NVT, ప్రధాన కార్యదర్శి రాజు కొమిరిశెట్టి సభ్యులతో కలిసి పదవి విరమణ అయినా ఎంప్లాయిస్ ని శాలువాళ్ళతో సత్కరించి గిఫ్ట్స్ అందజేసి శుభాకాంక్షలు తెలియజేసినారు. వారు మాట్లాడుతూ బ్యాంకుకు ఖాతాదారులకు ఎన్నో సేవలు అందించి, ఉద్యోగంలో ఎలాంటి మాచ్చలేకుండా అందరి మన్ననలు పొందడం గర్వకారణం అని, మిగతా శేష జీవితాన్ని సంపూర్ణమైన ఆరోగ్యంతో కుటుంబ సభ్యులతో సుఖ సంతోషాలతో ఆనందంగా గడపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో RM వి శ్రీనివాసరావు, OBC హెడ్ కోటర్ DGS సురేందర్, SBISUSC ఖమ్మం రీజనల్ సెక్రెటరీ K రాంబాబు ,OBC వైస్ ప్రెసిడెంట్ గురుమూర్తి, RS ప్రభాకర్, సేవ వైస్ ప్రెసిడెంట్ P సంతోష్, చైతన్య బ్యాంకు ఉద్యోగులు వారి బంధువులు స్నేహితులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేసినారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరు కృషి చెయ్యాలి



**జయభేరి, దేవరకొండ :**

దేవరకొండ HMC డాన్స్ స్కూల్ విద్యార్థులు రోడ్డు ప్రమాదాల పై అవగాహన డాన్స్ కార్యక్రమం నిర్వహించినారు. DSP ఎం.వి. శ్రీనివాస్‌రావు రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన రోడ్ సేఫ్టీ అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. మద్యం తాగి వాహనాలు నడపరాదని, హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని కోరారు. యువతకు మద్యం, మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలను వివరించారు. HMC డాన్స్ స్కూల్ విద్యార్థులు వారు చేసిన నృత్యానికి DSP. డాన్స్ మాస్టర్ ఏడుకొండలు, వారి విద్యార్థులను అభినందించినారు. ఈ కార్యక్రమంలో సీఐ వెంకట్ రెడ్డి, ఎస్సై లక్ష్మీనారాయణ రెడ్డి, రాజు, నీలా రవికుమార్, కొండల్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కోర్సుల్లో మూడవ విడత ప్రవేశాల ప్రక్రియ ప్రారంభం

- తెలంగాణ గిరిజన మహిళా డిగ్రీ కళాశాల 2026--2027 విద్యా సంవత్సరానికి ఆయా కోర్సుల్లో మూడవ విడత



**జయభేరి, దేవరకొండ :**

మే 31 నుండి జూన్ 15 వరకు ప్రవేశాల ప్రక్రియ ప్రారంభం అయినది. కావున విద్యార్థినులు దోస్త్ వెబ్ సైట్ లో ఐడి క్రియేట్ చేసి కళాశాలను సంప్రదించాలని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం. హరిప్రియ , అధ్యాపక బృందం తెలియజేశారు. కళాశాలలో BA, BCOM ( computer applications& G), BSC (Life science & Physical science) గ్రూప్స్ లో సీట్లు అందుబాటులో ఉన్నాయన్నారు. ఇంటర్ పూర్తయిన గిరిజన విద్యార్థినులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇతర వివరాల కోసం సెల్ :93466 28733,9398017030 నంబర్లను సంప్రదించాలని సూచించారు.

# మన్యంకొండలో ఆధ్యాత్మిక వాతావరణం

- వైభవంగా వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం
- వంశపారంపర్య ధర్మకర్త మధుసూదన్ కుమార్ ఆధ్వర్యంలో కళ్యాణం మహోత్సవం

**జయభేరి, దేవరకద్ర :**

మహబూబ్ నగర్ జిల్లా లోని ప్రధాన పుణ్యక్షేత్రమైన మన్యంకొండ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో ఆదివారం కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. కళ్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. అందులో భాగంగానే ఈ పవిత్ర





పుణ్య కార్యక్రమాన్ని సాంప్రదాయ రీతిలో భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి దంపతులను గర్భగుడి నుండి శోభాయమానంగా అలంకరించిన పల్లకిలో దేవస్థానం ముందున్న రథమండపం వరకు ఊరేగింపుగా తీసుకువచ్చారు. భక్తుల హరినామశ్చరణ, పురోహితుల వేదమంత్రాలు, సన్నాయి వాయిద్యాల మధ్య ఈ ఊరేగింపు ముందుకు కదిలింది. అనంతరం రథ మండపంలో స్వామి కళ్యాణ మహోత్సవాన్ని దేవస్థానం చైర్మన్, వంశపారంపర్య ధర్మకర్త అళహరి మధుసూదన్ కుమార్ ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా వివిధ పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అశేష భక్త జనావళి తిలకిస్తుండగా శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు. సాంప్రదాయ రీతిలో తలంబ్రాల ఘట్టాన్ని నిర్వహించారు. స్వామివారి కళ్యాణ మహోత్సవాన్ని తిలకించడానికి జిల్లా నలుమూలల నుండి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. విశేష దినోత్సవం సందర్భంగా దేవస్థానం వద్ద భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఏర్పాట్లు చేశారు. కళ్యాణ మహోత్సవం అనంతరం తిరిగి స్వామి దంపతులను పల్లకిలో గర్భగుడిలోకి తీసుకెళ్లి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్, వంశపార పర్య ధర్మకర్త అళహరి మధుసూదన్ కుమార్, అళహరి రామకృష్ణ, ఈఓ శ్రీనివాసరాజు, ప్రధాన పూజారులు రాజేష్, నరసింహయ్య, పర్యవేక్షకుడు నిత్యానంద చారి, దేవస్థానం పురోహితులు, సిబ్బంది, వివిధ ప్రాంతాల నుండి తరలివచ్చిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉద్యమకారులకు గుర్తింపు ఎక్కడ..?

- రసాభాసగా మేడ్చల్ బిఆర్ఎస్ సమావేశం

**జయభేరి, మేడ్చల్ :**



మేడ్చల్ పట్టణంలో ఆదివారం ఏర్పాటు చేసిన బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం రసాభాసగా సాగింది. రానున్న జిహెచ్ఎంసి ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని బూత్ స్థాయిలో బిఆర్ఎస్ పార్టీ బలోపేతం కోసం అధిష్టానం సభ్యత్వ నమోదు ఏర్పాటు చేసి కార్యకర్తల సమావేశం నిర్వహించింది. మేడ్చల్ పట్టణ అధ్యక్షుడు భాస్కర్ యాదవ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి మల్కాజిగిరి పార్లమెంట్ ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. సమావేశం మధ్యలో రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతున్న సమయంలో రావల్ కోల్ గ్రామానికి చెందిన సాయిలు పార్టీలో ఉద్యమకారులకు సరైన గుర్తింపు లేదని ఆరోపిస్తూ వాగ్వాదానికి దిగాడు. దింతో సమావేశం రసాభాసగా తయారైంది. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన ఉద్యమకారులకు ప్రస్తుతం బీఆర్ఎస్ పార్టీలో తగిన గుర్తింపు లభించడం లేదంటూ అసంతృప్తి వ్యక్తం చేశారు. పార్టీ ఆవిర్భావం నుంచి కష్టపడి పనిచేసిన నాయకులను పక్కన పెట్టి, కొత్తగా వచ్చిన వారికి ప్రాధాన్యం ఇస్తున్నారని విమర్శించారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ప్రజల్లోకి వెళ్లి పార్టీ బలోపేతానికి కృషి చేసిన కార్యకర్తలకు పదవులు, అవకాశాలు కల్పించడంలో పార్టీ నాయకత్వం విఫలమైందని ఆరోపించారు. ఎన్నికల సమయంలో మాత్రమే ఉద్యమకారులను కీలుబొమ్మల వాడుకుంటున్నారని, ఆ తరువాత వారిని విస్మరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీ భవిష్యత్తు బలోపేతానికి నిజమైన ఉద్యమకారులను గుర్తించి, వారికి తగిన గౌరవం, అవకాశాలు కల్పించాలని వారు డిమాండ్ చేశారు. ఉద్యమ స్ఫూర్తిని కాపాడుకోవాలంటే కష్టపడ్డ వారిని ప్రోత్సహించడం అవసరమని అభిప్రాయపడ్డారు.



## నేడు మణికొండలో హిందూ సమ్మేళనం

- హాజరుకానున్న శంకర స్వామీజీ

**జయభేరి, దేవరకద్ర :**

మహబూబ్ నగర్ రూరల్ మండలంలోని మణికొండలో సోమవారం హిందూ సమ్మేళనం కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి శ్రీ మణికేశ మహా సంస్థానం దామరచెడ్ తెలంగాణ, సాదు పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు, విశ్వహిందూ పరిషత్ సామాజిక సమరసత తెలంగాణ ప్రాంత మార్గదర్శకుడు శ్రీ శ్రీ శంకర స్వామీజీ ముఖ్యఅతిథిగా హాజరవుతున్నారు. ఈ సమ్మేళనంలో విభాగ్ ధర్మ జాగరణ ప్రముఖ పాలమూరు విభాగ్ శ్రీ మాలే లక్ష్మీకాంత్ రెడ్డి వక్తగా వ్యవహరించ నున్నారు. సాయంత్రం 5 గంటలకు స్థానిక ఆసుపత్రి మైదానం ఆవరణలో జరుగు ఈ హిందూ సమ్మేళన కార్యక్రమం అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని కూడా నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కావున ఈ కార్యక్రమానికి ప్రతి హిందూ కుటుంబం తప్పక హాజరుకావాలని వారు కోరారు.

# ఈ హెచ్ ఎస్ పేరిట మినహాయింపు చేయడం సమంజసం కాదు

- ఖండించిన తెలంగాణ స్టేట్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సంఘం

**జయభేరి, దేవరకద్ర :**



ఉద్యోగుల మే నెల వేతనం నుండి ఈ హెచ్ ఎస్ కోసం 1.5% వేతనాన్ని బలవంతంగా మినహాయింపు చేయడాన్ని తెలంగాణ స్టేట్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సంఘం ఆదివారం (టిఎస్ జిహెచ్ ఎంఎ) సంఘం అధ్యక్షులు అనంతప్ప, ప్రధాన కార్యదర్శి కే జగదీష్ కుమార్, కోశాధికారి అబ్దుల్ హక్, గౌరవ అధ్యక్షుడు బాలు యాదవ్ తీవ్రంగా ఖండించారు.విధివిధానాలు రూపొందించకుండా, క్షేత్రస్థాయిలో ఏర్పడ్డ సందేహాలను నివృత్తి చేయకుండా భార్యాభర్తలు ఇద్దరు ఉద్యోగులు అయితే ఎవరు చెల్లించాలి అనే క్లారిటీ ఇవ్వకుండా, ఇంక అనేకమంది ఉపాధ్యాయులు ఈ హెచ్ ఎస్ కొరకు వారి వివరాలు నమోదు చేయకుండానే వేతనం నుండి ఈ హెచ్ ఎస్ పేరిట మీనాయింపు చేయడం సమంజసం కాదని సంఘ సభ్యులు అన్నారు. కావున మినహాయించిన వేతనాన్ని తక్షణమే ఉద్యోగుల ఎకౌంటుకు తిరిగి జమ చేయాలని వారు డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఎంప్లాయిస్ ఆరోగ్య పథకం కోసం ఉద్యోగుల మే నెల వేతనం నుండి 1.5% శాతం మూలవేతనంపై మినహాయిస్తూ పేస్లిప్స్ జనరేట్ చేశారన్నారు. ఆరోగ్య పథకానికి సంబంధించి విధివిధానాలు రూపొందించకుండా, కనీసం డ్రాయింగ్ అధికారులకు సమాచారం ఇవ్వకుండా ప్రభుత్వం దొడ్డిదారిన ఉద్యోగుల వేతనం నుండి మినహాయింపు చేయడాన్ని టీఎస్ జిహెచ్ఎంఏ సంఘం తీవ్రంగా ఖండిస్తుందన్నారు. రాష్ట్రంలోని ఏ హాస్పిటల్స్ లో ఈ ఆరోగ్య పథకాన్ని అమలు చేస్తున్నారనే స్పష్టత లేదు, భార్యాభర్తలు ఉద్యోగులైన సందర్భాలలో, తల్లిదండ్రులు ఉద్యోగులైన సందర్భాల్లో, వేతన మినహాయింపులు ఏ విధంగా చేస్తారనే నిబంధనలు రూపొందించకుండానే ప్రతి ఉద్యోగి నుండి మినహాయింపు చేయడం ఎంతవరకు సమంజసం అని వారు ప్రశ్నించారు. ఇది అక్రమమైన చర్యగా భావిస్తున్నామన్నారు. హెల్త్ కార్డులు జారీ చేయకుండా, టీచర్ల సమ్మతి తీసుకోకుండా మినహాయించిన 1.5 శాతం వేతనాన్నీ ఉద్యోగుల ఎకౌంటుకు వెంటనే తిరిగి జమ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు.

## అమరవీరులకు కొవ్వొత్తులతో నివాళులు

- జర్నలిస్టులకు అండగా టీజేఎఫ్

**జయభేరి, దేవరకొండ :**



తెలంగాణ స్వరాష్ట్ర ఆకాంక్ష కోసం ఏర్పడిన తెలంగాణ జర్నలిస్టుల ఫోరం ఏర్పాటై 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా దేవరకొండ తెలంగాణ జర్నలిస్టుల ఫోరం దేవరకొండ డివిజన్ అధ్యక్షుడు కొమ్మినేని ఆంజనేయులు యాదవ్ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక తెలంగాణ తల్లి విగ్రహం వద్ద తెలంగాణ అమరవీరులను స్మరించుకుంటూ కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించి నివాళులు అర్పించారు.

నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాలలో కొవ్వొత్తులు వెలిగించి తెలంగాణ రాష్ట్ర సాధనలో అమరులైన జర్నలిస్టులకు అమరవీరులకు నివాళులు అర్పించినట్లు తెలిపారు.

ఈ సందర్భంగా అధ్యక్షుడు కొమ్మినేని ఆంజనేయులు యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ ఏర్పాటు లో జర్నలిస్టులు ముందుండి తెలంగాణ ఏర్పాటు కోసం ఉద్యమించారని తెలిపారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కార దిశకు టీజేఎఫ్ 143 అండగా ఉంటుందని వారి సమస్యల పరిష్కార దిశగా అనునిత్యం పనిచేస్తుందని తెలిపారు. ఆ స్వరాష్ట్ర ఆకాంక్షను కలం యోధుల పోరాటాన్ని పల్లె పల్లె నుండి పట్టణాల వరకు పత్రికల ద్వారా ఎలుగెత్తి చాటింది జర్నలిస్టులను తెలిపారు. ఆనాటి ఉద్యమ స్ఫూర్తిని స్మరించుకుంటూ గడచిన 25 సంవత్సరాల లో తెలంగాణ జర్నలిస్టుల ఫోరం ఉద్యమ చరిత్రను సమాజానికి తెలియజేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. రాబోవు రోజుల్లో సైతం టీయూడబ్ల్యూజే 143 ఆధ్వర్యంలో జర్నలిస్టుల సమస్యలపై ప్రభుత్వంపై పోరాటం నిర్వహిస్తుందని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో కోశాధికారి సముద్రాల వేణు, ఉపాధ్యక్షులు బిజిలి లింగం, హథిరాం, ముశిని అంజన్, చందంపేట మండల అధ్యక్షులు సుభాష్, వెంకటేశ్వర్లు, బత్తులసురేష్, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అసలైన ఉద్యమ కారులలను ఎ విధంగా గుర్తిస్తారో..



**జయభేరి, హైదరాబాద్ :**

హైదరాబాద్ లోనీ బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం ప్రతినిధుల సదస్సు రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ముఖ్య అతిథిగా కేకే కమిటి సభ్యులు ప్రొఫెసర్ కోదండరాం, రాములు నాయక్, మోతె శోభన్ రెడ్డి మాట్లాడుతూ.. జూన్ 4 తేదీన కేకే కమిటి సభ్యుల సమావేశం ఉంది. నిన్న జరిగిన కేకే కమిటి సభ్యుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో తెలంగాణ ఉద్యమ కారుల కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అభయ హస్తం ప్రజా పాలన దరఖాస్తు చేసుకున్న వారికి, రెవెన్యూ శాఖ, పోలీస్ ఇంటలిజెన్స్, ఇతర శాఖలు ఇచ్చిన నివేధికంగా ఆధారంగా కేకే కమిటి సభ్యులు మాట్లాడం జరిగింది. మల్లి జూన్ 4 తేదీన కేకే కమిటి సభ్యుల సమావేశం. తెలంగాణ ఉద్యమ కారుల జరిగిన విషయాలు తెలియ చేయడం జరుగుతుంది. ఇక్కడ జరిగిన ఉద్యమ కారుల ఆవేదన మేము ఈ నివేదికను తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి అందజేస్తాం అని మాట్లాడం జరిగింది. అసలైన ఉద్యమ కారులలను ఎ విధంగా గుర్తిస్తారో ఈ కేకే సభ్యులు మాట్లాడిన విషయాల ప్రకారం ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకొని ఉండాలి. 1. తెలంగాణ ఉద్యమ కారుల సమయంలో అమరులైన మిగిలిన వారిని గుర్తించాలి. 2. తెలంగాణ ఉద్యమ కారుల సమయములో FIR ఉన్న వికలాంగులను గుర్తించాలి. 3. తెలంగాణ ఉద్యమ కారులు FIR అయి ఉండి జైలు పోయిన వారిని గుర్తించాలి. కేకే కమిటి సభ్యులు మాట్లాడం జరిగింది. ఉద్యమ కారులు వారి ఆవేదన చెప్పుకున్నారు. మేము తెచ్చు కున్నా తెలంగాణ 14 years పోరాటం మాకు కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి మాకు న్యాయం చేస్తారని ప్రతినిధుల సదస్సులో ఉద్యమ కారులు మాట్లాడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ కారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ‘ఏకే47’లో దేవయాని శర్మ?



ప్రముఖ వెబ్ సిరీస్ ‘సేవ్ ది టైగర్స్’ ద్వారా మంచి గుర్తింపు తెచ్చుకున్న నటి దేవయాని శర్మ, వెంకటేష్ – త్రివిక్రమ్ శ్రీనివాస్ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న ‘ఆదర్శ కుటుంబం హౌస్ నెం. 47 (ఏకే47)’ ఈ చిత్రంలో ఓ కీలక పాత్రలో కనిపించనున్నట్లు సమాచారం. కథలో ఆమె పాత్రకు ప్రత్యేక ప్రాధాన్యత ఉంటుందని, సినిమా నడకలో ముఖ్యమైన మలుపులకు కారణమయ్యే పాత్రగా ఉండొచ్చని సినీ వర్గాలు చెబుతున్నాయి. అయితే ఆమె పాత్రకు సంబంధించిన పూర్తి వివరాలు మాత్రం ఇంకా గోప్యంగానే ఉంచారు. దేవయాని శర్మకు ఇది కెరీర్ పరంగా మరో పెద్ద అవకాశం కానుంది. ఇప్పటికే ‘సేవ్ ది టైగర్స్’ ద్వారా కుటుంబ ప్రేక్షకులకు చేరువైన ఆమె, ఇప్పుడు వెంకటేష్, త్రివిక్రమ్ వంటి క్రేజీ కాంబినేషన్ సినిమాలో నటించడం ద్వారా మరింత గుర్తింపు పొందే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇదిలా ఉంటే, దేవయాని శర్మ నటించిన ‘సేవ్ ది టైగర్స్’ మూడో సీజన్ కూడా విడుదలకు సిద్ధమవుతోంది. జూన్ 19 నుంచి ఈ సిరీస్ ప్రేక్షకుల ముందుకు రానుండగా, గత రెండు సీజన్ల మాదిరిగానే ఈసారి కూడా వినోదభరితంగా ఉండబోతుందని భావిస్తున్నారు. ఈ సినిమాలో వెంకటేష్ సరసన శ్రీనిధి శెట్టి హీరోయిన్‌గా నటిస్తోంది. ఇప్పుడు దేవయాని శర్మ ఎంట్రీ వార్తతో సినిమాపై మరింత ఆసక్తి పెరిగింది.



# పొలాచ్చిలో కొత్త షెడ్యూల్?

కేఎస్ రవీంద్ర (బాబీ) దర్శకత్వంలో అగ్ర కథానాయకుడు చిరంజీవి నటిస్తున్న చిత్రం షూటింగ్ ఇటీవలే లాంఛనంగా మొదలైన విషయం తెలిసిందే. తాజా షెడ్యూల్‌లో చిరంజీవి, అనస్వర రాజన్‌లపై కీలకమైన సన్నివేశాలను దర్శకుడు బాబీ చిత్రీకరించారు. త్వరలోనే నెక్స్ట్ షెడ్యూల్‌ని కూడా మొదలపెట్టనున్నారు. తాజా సమాచారం ప్రకారం ఈ నెల నుంచే పొలాచ్చిలో కొత్త షెడ్యూల్ ప్రారంభం కానున్నది. రెండు వారాలపాటు సాగే ఈ షెడ్యూల్‌లో చిత్ర ప్రధాన తారాగణమంతా పాల్గొంటారని వినికిడి. ఇక ఇందులో చిరంజీవి పాత్ర చాలా ఎమోషనల్‌గా ఉంటుందని ఇన్‌సైడ్ టాక్. ‘వాల్తేరువీరయ్య’లో చిరంజీవిలోని హ్యూమర్‌ని హైలైట్ చేసిన బాబీ.. ఈ సినిమాలో మెగాస్టార్‌లోని ఎమోషనల్ యాంగిల్‌ని చూపిచనున్నారని వినికిడి. మరో ఆసక్తికరమైన విషయం ఏంటంటే.. హీరో నారా రోహిత్ ఈ సినిమాలో ఓ ప్రత్యేక పాత్ర పోషించనున్నారట. కథలో ఆయన పాత్ర ఆసక్తికరంగా ఉంటుందని తెలిసింది. ఉన్నతమైన సాంకేతిక విలువలతో కేవీఎన్ ప్రొడక్షన్స్ నిర్మిస్తున్న ఈ భారీ చిత్రం వచ్చే ఏడాది సంక్రాంతికి విడుదల కానున్నది. తమన్ సంగీత దర్శకుడు.

# ‘జైలర్ 2’లో హృతిక్‌రోషన్?



సూపర్‌స్టార్ రజనీకాంత్ ‘జైలర్ 2’ అనగానే ముందు అందరికీ క్యామియోలే గుర్తొస్తున్నాయి. ‘జైలర్’లో మోహన్‌లాల్, శివరాజ్‌కుమార్ ప్రత్యేకపాత్రల్లో కనిపించి సినిమా విజయంలో కీలక పాత్ర పోషించారు. ‘జైలర్ 2’లో మరిన్ని క్యామియోలు ఉంటాయని దర్శకుడు నెల్సన్ దిలీప్‌కుమార్ ప్రకటించడంతో ఈ సినిమాపై అంచనాలు రెట్టింపయ్యాయి. ఇందులో ఓ కీలకమైన క్యామియో రోల్‌కి నందమూరి బాలకృష్ణను అడిగారు నెల్సన్. బిజీ కారణం చేత ఆయన ఆ రోల్‌ని సున్నితంగా తిరస్కరించారు. తర్వాత ఆ రోల్‌లో బాలీవుడ్ సూపర్‌స్టార్ షారుక్‌ఖాన్ నటిస్తారని వార్తలొచ్చాయి. అయితే.. తాజాగా ఆ రోల్‌ని బాలీవుడ్ టాప్‌హీరో హృతిక్‌రోషన్ పోషిస్తున్నట్టు కోలీవుడ్ మీడియా కోడై కూస్తున్నది. 40ఏండ్ల క్రితం రజనీకాంత్ నటించిన బాలీవుడ్ చిత్రం ‘భగవాన్ దాదా’లో చైల్డ్ ఆర్టిస్టుగా నటించారు హృతిక్. ఇప్పుడు అదే రజనీ సినిమాలో గెస్ట్‌గా నటించనుండటం నిజంగా విశేషమే. దీనికి సంబంధించిన అధికారిక ప్రకటన రావాల్సివుంది.

# నేను మహేష్ బాబాయ్‌కు డైహార్డ్ ఫ్యాన్





ఆర్ఎక్స్ 100, మంగళవారం వంటి విభిన్న చిత్రాలతో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న క్రియేటివ్ డైరెక్టర్ అజయ్ భూపతి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ‘శ్రీనివాస మంగాపురం’ హీరోగా పరిచయమౌతున్న జయకృష్ణ ఘట్టమనేని ఇప్పటికే తన స్టన్నింగ్ లుక్స్, ఆకట్టుకునే బేస్ వాయిస్‌తో మంచి ఇంప్రెషన్ క్రియేట్ చేశారు. సూపర్ స్టార్ కృష్ణ మనవడిగా, మహేష్ బాబు అన్న కొడుకుగా భారీ అంచనాల మధ్య ఇండస్ట్రీలోకి అడుగుపెడుతున్నారు. విజువల్‌గా అద్భుతమైన, వైలెంట్ రొమాంటిక్ డ్రామాగా రూపొందుతోంది. ఈ చిత్రంతో బాలీవుడ్ నటి రవీనా టాండన్ కుమార్తె రాషా తడాని తెలుగు తెరకు పరిచయం అవుతున్నారు. లెజెండరీ నిర్మాత అశ్వినీ దత్ సమర్పణలో, జెమినీ కిరణ్ తన ‘చందమామ కథలు’ బ్యానర్‌పై ఈ చిత్రాన్ని భారీ స్థాయిలో నిర్మిస్తున్నారు. ‘శ్రీనివాస మంగాపురం’ ఒక గ్రాండ్ థియేట్రికల్ ఎక్స్‌పీరియన్స్‌గా ప్రేక్షకుల ముందుకు రానుంది. సూపర్ స్టార్ కృష్ణ జయంతి సందర్భంగా శ్రీను&మంగా పాత్రలని పరిచయం చేస్తూ గ్రాండ్ ఈవెంట్ నిర్వహించారు. శ్రీను అండ్ మంగా ఈవెంట్‌లో హీరో జయకృష్ణ ఘట్టమనేని మాట్లాడుతూ.. తాతయ్య కృష్ణ గారు నాకు దేవుడితో సమానం. ఆయనపై నాకు ఉన్న అభిమానాన్ని మాటల్లో చెప్పలేను. ఆయన ఎక్కడ ఉన్నా ఆయన ఆశీస్సులు నాతో ఉంటాయని నమ్ముతున్నాను. ‘శ్రీనివాస మంగాపురం’ నా తొలి చిత్రం. అజయ్ భూపతి గారు ఈ కథ చెప్పినప్పుడు ఇందులో ఉన్న ఎమోషన్స్, నా పాత్రలోని డెప్త్ నన్ను చాలా ఆకట్టుకున్నాయి. ఈ క్యారెక్టర్ ద్వారా నన్ను నేను ఛాలెంజ్ చేసుకోవచ్చని, నటుడిగా నిరూపించుకునే అవకాశం దొరుకుతుందని భావించాను. అజయ్ భూపతి గారితో కలిసి పనిచేసే అవకాశం రావడం చాలా ఆనందంగా ఉంది. నా తొలి సినిమాకే ఆయనలాంటి దర్శకుడు దొరకడం అదృష్టంగా భావిస్తున్నాను. దత్తు గారు మా తాతగారితో ‘అగ్నిపర్వతం’, బాబాయ్ మహేష్ బాబు గారితో ‘రాజకుమారుడు’ చేశారు. ఇప్పుడు నన్ను హీరోగా పరిచయం చేస్తున్నారు. ఆయనకు జీవితాంతం రుణపడి ఉంటాను. హీరో అవ్వాలనే ఆలోచనకు ప్రేరణ మా బంగారు తాతయ్య. ఆయన లేకపోతే నేను ఈరోజు ఇక్కడ ఉండేవాడిని కాదు. మా డీవోపీ జై కృష్ణ గారు అద్భుతమైన విజువల్స్ అందించారు. ఆయన నుంచి చాలా విషయాలు నేర్చుకున్నాను. ఈ సినిమాలోని పాటలన్నీ బ్లాక్‌బస్టర్ అవుతాయి. ఇప్పటికే విడుదలైన రెండు పాటలు ప్రేక్షకులను అలరిస్తున్నాయి. జీవీ ప్రకాష్ గారు అద్భుతమైన సంగీతం అందించారు. ఈ సినిమాకు పనిచేసిన టెక్నీషియన్స్ అందరూ ఎంతో అంకితభావంతో పనిచేశారు. రాషా అద్భుతమైన నటి. అలాగే చాలా మంచి మనిషి. ఎప్పుడూ పాజిటివ్‌గా ఉంటుంది. తనతో కలిసి నటించడం చాలా ఆనందంగా అనిపించింది. మోహన్ బాబు గారు, నరేష్ గారు వంటి లెజెండరీ నటులతో కలిసి నటించడం కూడా ఎంతో సంతోషాన్ని ఇచ్చింది. ఈ సినిమాను మీరందరూ తప్పకుండా ఎంజాయ్ చేస్తారని నమ్ముతున్నాను. నేను మహేష్ బాబాయ్‌కు డైహార్డ్ ఫ్యాన్‌ని. ఈ సినిమా ఫస్ట్ లుక్, టీజర్‌ను ఆయనే లాంచ్ చేశారు. ఎప్పటికప్పుడు నాకు ఫీడ్‌బ్యాక్ ఇస్తూ ప్రోత్సహిస్తున్నారు. థ్యాంక్యూ సో మచ్ బాబాయ్. ఈ సందర్భంగా మా నాన్నగారు రమేష్‌బాబు గారిని తలుచుకుంటున్నాను అంటూ స్పీచ్ అరడగొట్టేశాడు.

# అయినా తగ్గని క్రేజ్..

కెరీర్ బిగినింగ్ లో పద్దతిగా, నటనకు ప్రాధాన్యత ఉన్న పాత్రలు ఎంచుకుంటూ.. డీగ్లామర్ రోల్ లో నటించింది.. ఇప్పుడు హాట్ లుక్స్ తో ప్రేక్షకులను కవ్విస్తుంది. ఇంతకూ ఆమె ఎవరో కనిపెట్టరా.? తొలి సినిమాతోనే మంచి విజయాన్ని అందుకుంది ఈ అమ్మడు. ఆతర్వాత విభిన్న కథలను ఎంచుకుంటూ హీరోయిన్‌గా చేస్తుంది. కానీ ఆశించిన స్థాయిలో సక్సెస్ మాత్రం సాధించలేకపోయింది. ఆమె ఎవరో కాదు టాలీవుడ్ క్రేజీ బ్యూటీ రుహానీ శర్మ. తెలుగులో ఈ అమ్మడు చిలసౌ సినిమాతో టాలీవుడ్ ప్రేక్షకులను పలకరించింది. మొదటి సినిమాతోనే తెలుగు కుర్రాళ్ల హృదయాలను దోచేసింది హీరోయిన్ రుహానీ శర్మ. చిలసౌ సినిమాతో మంచి గుర్తింపు తెచ్చుకున్న ఈ అమ్మడు ఆ తర్వాత సరైన క్రేజ్ మాత్రం సొంతం చేసుకోలేదు. టాలీవుడ్ ఇండస్ట్రీలో అడపాదడపా సినిమాలు చేస్తూ ప్రేక్షకులను అలరిస్తున్న ఈ బ్యూటీ.. బాలీవుడ్ లోనూ ఈ చిన్నది తన అదృష్టం పరీక్షించుకుంది. చి.ల.సౌ సినిమా తర్వాత హిట్, డర్టీ హరి, నూటొక్క జిల్లాల అందగాడు, హర్, సైంధవ్, ఆపరేషన్ వాలెంటైన్, శ్రీరంగనీతులు సినిమాలు చేసింది. వీటిలో చి.ల.సౌ, హిట్ సినిమాలు మాత్రమే హిట్ అయ్యాయి.



Printed and Published, Editor & Owned by **MOTHE RAGHU THIRUPATHI REDDY**, Printed at **Sri Muktheswara Publications**, Plot No. 31, Mallikarjuna Nagar Colony, Sagar Ring Road, Bairamal Guda, Hyderabad-500079, Dist. Rangareddy, Telangana. Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500 039. **Cell: 9391 544 889**. **PRGI No: TGTEL/25/A0314**. email: **jayabherinews@gmail.com**, **www.jayabheridaily.com**